ANDHRA JYOTI, VIJAYAWADA. Regd, No. H 543

ఉదయం ★★★

Telephone 74343

ప్రయోగాత్మకపు పెండ్లి

తంపా ఫ్లారిడా మే 1— సంప్రదాయసిద్ధమైన పెండ్లికి కాలదోషం పట్టినట్లుగా వాదిస్తున్న ఒక క్రైస్తవ మతాధికారి వైతన్యంతో ఒక ఏడాదిపాటు వైవాహిక జీవితం గడిపితే భార్యాభర్తలు విడువుడు అన్యోన్య ప్రేమానురాగాలను వృద్ధిపరచుకొని, సుఖమయ జీవితాన్ని పొగిలంగిలరని వాపోయారు. అటి దంపతులు గడువు పూర్తి అయ్యేలోగా తమ భావిజీవితాన్ని నిర్ణయించుకోగల స్థితిలోకి రాగలరన్న విశ్వాసాన్ని రివరెండ్ ఆడ్రియన్ మెలాట్ వ్యక్తం చేశారు. వివాహ ప్రమాణం వలె కాను ఇరిపే ప్రత్యేకోత్సవం పెండ్లిని తట్టిలేపుచేయగలదని ఆయన అన్నారు.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

123348

డబ్బుకోసమేనా మా చింత? మార్గదర్శి ఉన్నది మా చింత!

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

హైదరాబాదు • సికింద్రాబాదు • విజయవాడ • విశాఖపట్నం • గుంటూరు

సంపుటి 12 :: సంచిక 299 | విజయవాడ, మే 2, 1972 మంగళవారం | 6 పేజీలు 18 పైసలు | Incl. Excise Duty

దక్షిణ వియత్నాంలో ప్రథమ రాష్ట్ర రాజధాని పతనం

లోకం తీరు

"తీరా జన్మదినోత్సవానికి అన్ని ఏర్పాట్లు అయిన తరువాత ఆయన రద్దుచేసుకోమంటున్నారు"

"అయితే ఇంకొకరి నెవరినైనా చూడండి, జన్మదినోత్సవం చేసేద్దాం."

అణ్వాయుధ పోటీ నివారణ ఒప్పందం

నిక్సన్ త్వరలో నిర్ణయం చేయవచ్చునట

వాషింగ్టన్, మే 1— అణ్వాయుధ వ్యాప్తి నిరోధించడంలో పోటీపడే యూనియన్‌తో ఒప్పందం చేసుకోవడానికి సంసిద్ధం అని ప్రెసిడెంటు నిక్సన్ త్వరలో నిర్ణయం చేయనున్నారని అమెరికా విదేశాంగ మంత్రి విలియం రాజర్స్ చెప్పారు.

మే 22వ తేదీన మాస్కో శిఖరాగ్రసదస్సుకు ముందే ఇటి ఒప్పందం పూర్తయ్యే కావచ్చునని ఆయన అన్నారు

ఒప్పందం అన్ని అంశాలను పూర్తిగా పరిశీలించకపోయినప్పటికి ఈ విషయంలో తగిన ప్రగతి కనపడుతున్నదని ఆయన అన్నారు.

క్వాంగ్‌ట్రీ నుంచి సైగాన్ సేనల పలాయనం: హెలికాప్టర్లలో అమెరికన్ సలహాదారుల తరలింపు

సైగాన్‌ను కాపాడడానికి అవసరమైన సైనిక చర్యలను గైకొననున్నట్టు రాజర్స్ ప్రకటన

అమెరికన్ వైమానిక, నౌకా బలాలు మాత్రమే శత్రువు ముట్టడిని నిరోధిస్తున్నట్టు నిక్సన్ వివరణ

వాషింగ్టన్, మే 1—

ఉత్తర వియత్నాం ముట్టడిని నివారించి, దక్షిణ వియత్నాం మనుగడను కాపాడడానికి అణ్వస్త్రాలను ప్రయోగించడం, కొత్త సేనలను తరలించడం మినహాగా తక్కిన "అవసరమైన అన్ని సైనిక చర్యల"ను ప్రెసిడెంట్ నిక్సన్ తీసుకోనున్నట్లు నిన్న అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ విలియం రాజర్స్ ప్రకటించారు.

దక్షిణ వియత్నాంలో ఉత్తరాన చిట్టచివరవున్న కీలకమైన రాష్ట్ర రాజధాని నగరం క్వాంగ్‌ట్రి కమ్యూనిస్టు దళాలకు స్వాధీనమయ్యింది. అమెరికన్ సలహాదారులు అందరినీ అక్కడి నుంచి తరలించారు.

దక్షిణ వియత్నాంను బలపరచుకోవడం నుంచి కమ్యూనిస్టు బలాలను అమెరికన్ వైమానిక, నౌకా దళాలు మాత్రమే నిరోధిస్తున్నట్లు నిన్న రాత్రి ప్రెసిడెంట్ నిక్సన్ వివరించారు.

శత్రువు ముట్టడి కొనసాగినంతకాలం ఉత్తర వియత్నాంపై బాంబింగ్‌ను విరమించబోమని ప్రెసిడెంట్ నిక్సన్ ఉద్ఘాటించారు

ప్రెసిడెంట్ నిక్సన్ ఇంకా ఇలా చెప్పారు.

"ఉత్తర వియత్నాంవారు దక్షిణాదిపై ఇప్పటి ముట్టడిని కొనసాగిస్తే, వారు అమిత పాపహానికి పాల్పడుతున్నారని భావించాలి. నేను అంతవరకు మాత్రమే చెప్పగలను. ఏ మార్గాన్ని అనుసరించేది వారే నిర్ణయించుకోవాలి."

అర్థశాస్త్ర మంత్రి డాన్ బి. కోవాల్స్కీ గృహంలో ఏర్పాటుచేసిన విందు సందర్భంలో పత్రికా విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ప్రెసిడెంట్ నిక్సన్ ఈ విషయాన్ని స్పష్టంచేశారు.

ప్రెసిడెంట్ నిక్సన్ ఇంకా ఇలా అన్నారు

"మార్చి 31వ తేదీన ప్రారంభమైన ఉత్తర వియత్నామ్ బలాల ముట్టడి కనీసం మరి వారాలైనా వారాల వరకు కొనసాగగలదని భావిస్తున్నట్లు వియత్నాంనుంచి గూఢచారి సంస్థ పంపిన రిపోర్టులు తెల్పుతున్నాయి.

"కాని, ఉత్తర వియత్నాంవారు ఎంతకు అనుకూలంగా దక్షిణ వియత్నాం ప్రజలను సమీకరించడానికి చేసిన ప్రయత్నాలు పూర్తిగా విఫలమైనాయి.

"అమెరికా ఇప్పటి మాదిరిగానైనా మానిక, నౌకా దళాల ద్వారా సహాయాన్ని అందజేయడాన్ని కొనసాగించిన పక్షంలో దక్షిణ వియత్నాం సేనలు కమ్యూనిస్టుల ముట్టడిని త్రిప్పికొట్టగలవు.

"ప్రస్తుత పరిస్థితిలో నౌకా, వైమానిక బలాలను ఉపసంహరించినట్లయితే కమ్యూనిస్టులకు దక్షిణ వియత్నాంను అప్పజెప్పడమే కాగలదు.

ఉత్తరవియత్నాంపై అమెరికా బాంబింగ్ మళ్లీ ప్రారంభించడాన్ని గురించి కొందరు డెమొక్రాటిక్ ప్రెసిడెన్షియల్ అభ్యర్థులు, కొన్ని వార్తా సంస్థలు చేస్తున్న విమర్శల గురించి ప్రస్తావించినప్పుడు ఆగ్రహావేశంతో ప్రెసిడెంట్ నిక్సన్ ఇలా అన్నారు:

"ప్రమాదభరితమైన కార్యక్రమంలో పిరికివైనా వైమానిక లక్ష్యాలను - కేవలం వైమానిక లక్ష్యాలను-దాడులకు గురిచేస్తున్న పాహాపోతులైన అమెరికన్‌లను విమర్శించడానికి బదులు యుద్ధ ఉద్యమాన్ని ప్రోత్సహిస్తున్న విమర్శకులను ఎదుర్కొనడానికి తమ శక్తి సామర్థ్యాలను కొంతవరకైనా మళ్ళించి వుండవలసింది"

ఒక దశలో ప్రెసిడెంట్ నిక్సన్ మరింత ఆవేశంతో బదులు చెబుతూ "ఎవరైనా చెప్పగోరితే దాన్ని హనోయ్‌కే చెప్పండి" అని తన విమర్శకులకు ప్రెసిడెంట్ నిక్సన్ సవాలు చేశారు.

ఉత్తర వియత్నాంలోని అనేకట్టంపై, రిజర్వాయర్లపై బాంబింగ్ దాడులకు ఎందుకు ఆదేశ మివ్వలేదని ప్రశ్నించగా, ప్రెసిడెంట్ నిక్సన్ సమాధానమిస్తూ ఇలా అన్నారు:

"అటి దాడులవల్ల జనావాసాలకు విశేష నష్టం కలుగుతుంది. మనం నివారించగోరుతున్న దుర్యోధనలో ఇదొకటి. ఇట్టి దుర్యోధనీయం కూడా కాదు.

"వియత్నాం యుద్ధానికి సాంఘిక అశాంతి, ఇతర ఆంతరంగిక సమస్యలు కారణమని చెప్పడం కేవలం అర్థరహితం.

"పోలిమెట్ యూనియన్‌తో, చైనాతో వాణిజ్యం క్రమంగా ప్రారంభమై రానున్న సంవత్సరాలలో పెంపొందగలదని భావిస్తున్నాము."

ప్రెసిడెంట్ నిక్సన్ ఇంకా ఇలా ప్రకటించారు:

"దక్షిణ వియత్నాంను కమ్యూనిస్టులు వశపరచుకొనడానికి నేను అనుమతిస్తే, అమెరికా అధ్యక్ష పదవి ప్రపంచం దృష్టిలో తన గౌరవ మర్యాదలను కోల్పోతుంది. నేను దాన్ని జరగ నివ్వబోను.

"గతంలో వియత్నాంలో కమ్యూనిస్టు విజయాలు వంతవించినప్పుడు రక్తపాతాలు జరిగాయి నేడు కమ్యూనిస్టులు విజయాన్ని పొందితే తిరిగి రక్తపాతం తప్పదు. దీనివల్ల అమెరికాకు తీరని అవమానతి కలగగలదు.

"దక్షిణ వియత్నామీయులు తమ దేశాన్ని కాపాడుకొనడంలో అమెరికన్ వైమానిక, నౌకాబలాన్ని అండగా వుండడం తప్ప నాకు మార్గాంతరం లేదు. చైనా, సోవియట్ యూనియన్‌ల సహాయంతో ఉత్తర వియత్నాం విజయాన్ని పొందితే, మధ్య ఆసియా, ఆసియా, యూరప్‌లలో అత్యంత తీవ్ర పరిణామాలు తప్పవు.

"నేను కాంతి అనేది ఒక్క వియత్నాం విషయానికే కాదు. మొత్తం ఆసియాలో, యూరప్‌లో

(మిగతా 3 వ పేజీలో)

శ్రీ కమలనయన్ బజాజ్ మృతి

అహ్మదాబాద్, మే 1— ప్రముఖ వాణిజ్యవేత్త, పారిశ్రామికవేత్త శ్రీ కమలనయన్ బజాజ్ నేటి తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు.

ఆయన వయస్సు 57 సంవత్సరాలు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె వున్నారు.

మాజీ పార్లమెంటు సభ్యులు, పాత కాంగ్రెసు కోశాధికారి అయిన శ్రీ జమ్నాలాల్ బజాజ్ తమ బావమరిది అయిన గుజరాత్ గవర్నర్ శ్రీమన్నారాయణ్ వద్దకు వచ్చారు. ఆయన నేటి ఉదయం ఎడతెగని మృతిచెందివుండగా కనుగొన్నారు.

తెల్లవారు జామున మూడు, అయిదు గంటల మధ్య సంభవించిన గుండెపోటుకు ఆయన మరణించి వుండవచ్చునని మెడికల్ కాలేజీ డీన్ డాక్టర్ గుప్తా చెప్పారు.

శ్రీ జమ్నాలాల్ మహాత్మా గాంధికి సన్నిహిత సహచరుడు.

ప్రధాని సంతాపం

శ్రీ కమల్‌నయన్ జమ్నాలాల్ అకస్మికమృతి పట్ల ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తపరిచారు.

శ్రీ జమ్నాలాల్ కుటుంబం తనకు చాలకాలం నుంచి తెలుసునని, స్వాతంత్ర్య పోరాటంలో ఆ కుటుంబం ప్రముఖపాత్ర నిర్వహించిందని ఆమె సందేశంలో పేర్కొన్నారు.

'కమతాల గరిష్ఠ పరిమితి తగ్గింపు రాజ్యాంగ సమ్మతమే': కేరళ చట్టంపై సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, మే 1—

ఏవో కొన్ని నిబంధనల విషయంలో మినహా, 1969 లో సవరించబడిన 1964 నాటి కేరళ భూసంస్కరణల చట్టాన్ని సవాలు చేయడానికి వీలులేదని, ఈ చట్టం లక్ష్యము, సవరణ చట్టం లక్ష్యము వ్యవసాయ సంస్కరణలు ప్రవేశపెట్టడమేనని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.

కేరళలో వివిధ కమతదారులవద్దనుండి, ప్రొడ్యూస్ కంపెనీ, తదితర కంపెనీలు పెట్టుకున్న రిట్ పిటిషన్లను కొంత కొట్టివేసింది.

పిటిషన్లు దాఖలు రాజ్యాంగంలోని 31-1 వ అర్టికల్ నిర్వచనం క్రింద విస్పష్టంగా ఎస్టేట్లు అని కేరళ హైకోర్టు యిచ్చిన తీర్పును సుప్రీంకోర్టు తోసివేసింది.

1964 చట్టం, 1969 సవరణ చట్టాలలో దూరమతాలకు నిర్ణయించిన గరిష్ఠ పరిమితి ఏకపక్షంగా, నిరంకుశమైనదిగా వున్నదని, తమ తీర్పులో హేతుబద్ధాగం జోడించిన్ను, కొట్టివేసి, మిగిలిన యూరిపిస్ తీర్పులు మాత్రమే అందువల్ల నిర్ణయించిన దూరపేక్షణ పరిధిలోకి ఇరవాటని పిటిషన్లు వాదించారు.

అన్ని దూరములను ఒక్క పంటకు వున్నది.

మాత్రమే వినియోగిస్తున్నందున, వాటిని కమతాల గరిష్ఠ పరిమితి చట్టం క్రిందకు తేవడం నిషేధ చూపదమేనని, రాజ్యాంగంలోని 31వ నిబంధన నుంచి తమకు రక్షణ

(మిగతా 3 వ పేజీలో)

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 1—

విజయవాడలో నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత 104.7 ఫారన్ హైట్ డిగ్రీలు వున్నది.

హైదరాబాద్‌లో గరిష్ఠ ఉష్ణోగ్రత 98.6 ఫారన్ హైట్ డిగ్రీలు

'కేంద్రంనుంచి ఋణం లభిస్తేనే శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి కాగలదు'

కృష్ణానదిపై కొత్త వంతెనను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" వరిలో)

హైదరాబాద్, మే 1—

శ్రీశైలం ప్రాజెక్టు వద్ద రు. 94.40 లక్షలు వ్యయపరచి కృష్ణానదిపై నిర్మించిన వంతెనకు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా అక్కడకు చేరిన ప్రజల నుద్దేశించి ప్రసంగిస్తూ శ్రీ నరసింహారావు, ఈ ప్రాంతం కర్నూలు - మహబూబ్ నగర్ జిల్లాలను కలపడమేగాక, ఆంధ్ర - తెలంగాణా ప్రాంతాలమధ్య జరగడం కూడా పూర్వగలదని, శ్రీశైలం పుణ్యక్షేత్రం సందర్శనకు హైదరాబాద్ నుంచి వెళ్ళే వేలాది మంది యాత్రికులకు ఇది సౌకర్యం కల్గిస్తుందని అన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం సమస్య

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం పరిష్కారమే సమస్య గురించి ప్రస్తావిస్తూ శ్రీ నరసింహారావు ప్రాజెక్టుపూర్తి చేయాలని ప్రభుత్వం చాలా ఆతురతతో వున్నదని, ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పూర్తి చేయడానికి తీసుకోదగిన చర్యలన్నింటిని తీసుకుంటామని అన్నారు.

ఈ ప్రాజెక్టు పనికి అమితమైన పెట్టుబడి అవసరమవుతున్నదని, కేంద్రం నుంచి ఎక్కువ ఋణాలు రాబట్టుకోవడంలో రాష్ట్రం అయోప్రయత్నం కాగలిగితే ఈ సమస్య పరిష్కారం కాగలదని శ్రీ నరసింహారావు అన్నారు.

రాష్ట్రంలో పెద్ద ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసేందుకు కేంద్రం నుంచి ఋణాలు తెప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శతథా కృషి చేయాలని ముఖ్యమంత్రి ధైర్యాన్ని కోరారు.

రాష్ట్రంలో మంచినీటి కరవు, విద్యుత్ కొరత గురించి ప్రస్తావిస్తూ శ్రీ నరసింహారావు, మరొక నెల రోజులలో వర్షాలు ప్రారంభం కావడంతో నీటి ఎద్దడి తగ్గుతుందని, కాని మొత్తంలో దీనివ్యయపర్చగలిగితేనే రాష్ట్రంలో విద్యుత్శక్తి కొరత సమస్య పరిష్కారం కాగలదని అన్నారు.

ఇన్నేండ్లుగా ఏదో ఒక కారణంచేత సమాజాభివృద్ధి పథకాలు అమలుజరగకుండా ఆగిపోయాయని, కాని ఇప్పుడు వాటిని కార్యాచరణ చేయడానికి వీలులేదని, ప్రాధాన్యం ప్రకారం అమలు జరుపుకోవాలని శ్రీ నరసింహారావు అన్నారు.

ఆర్థిక చిక్కులు ఎన్ని వున్నా ఈ ఏడాది విద్యాశాఖకు ఎక్కువ డబ్బు కేటాయించడమే. సాంఘిక సంక్షేమ పథకాల అమలు నిమిత్తం కూడా మరిన్ని నిధులు మంజూరు చేయనున్నామని ఆయన తెలిపారు.

ఈ పథకపు ప్లానింగు సభ్యుడు శ్రీ వి. వి. రాజు అధ్యక్షత వహిస్తూ శ్రీశైలం ప్రాజెక్టు ప్రాధాన్యతను నొక్కిచెబుతూ, త్వరగా నిర్మాణం పూర్తిచేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

అంతకుముందు చీఫ్ ఇంజనీర్ శ్రీ వి. సూర్యనారాయణ సదస్సులకు స్వాగతం చెప్పారు.

సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ ఆర్. వి. రావు సాంకేతిక వివరాలు గురించి వివరించి సమర్పించారు.

పథకపు హోరైన ప్రముఖులలో ఈక్రింది వారు వున్నారు:

శ్రీయుతులు కె. గోపాలనాయుడు (గవర్నర్ ఇరిగేషను మంత్రి), మాజీ మంత్రి శ్రీ వాసుదేవరావు, కర్నూలు జిల్లా కలెక్టర్ శ్రీ రాఘవేంద్రరావు, మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ అవదుల్లా పటేల్, ఆయకట్టు సర్పంచులు శ్రీ పుల్సారెడ్డి, కానసపల్లి వెంకటరత్నం, ఇతర అధికారులు, అధికారులు,

ఈ రోజు ఉదయం ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు శ్రీ మల్లికార్జున దేవాలయం సందర్శించారు.

ఖేమ్‌కరన్‌వద్ద పాక్ సైన్యంచే కాల్పులు

ఒక భారత సైనికునికి గాయాలు

అండిషర్, మే 1—

అమృత్‌సర్ జిల్లా ఖేమ్‌కరణ్ రంగంలో భారత సైనికదళంపై పాకిస్తాన్ సైనికులు కాల్పులు జరపగా, ఒక భారత సైనికుడు గాయపడినట్టు ఇక్కడకు అందిన అధికార సమాచారంవల్ల తెలుస్తున్నది.

భారత సైనికులు ఆత్మరక్షణార్థం ఎదురు కాల్పులు జరిపారని, పరితంగా ముగ్గురు పాకిస్తాన్ సైనికులు మరణించారని తెలుస్తున్నది.

అక్కడ రంగంలో భారత పాకిస్తాన్ సేనల మధ్య జరిగిన కాల్పులలో ఇరువురు మరణించినట్లు తెలుస్తున్నది, వీరిలో ఒక అధికారి కూడా వున్నాడు.

ఆహ్వానము

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల మహాసభ

ఈ నెల 5, 6 తేదీలలో

విజయవాడ — స్టేడియం గ్రౌండ్సులో

కార్యక్రమం

ది. 5-5-72	సా॥ గం॥ 5-00 లకు ప్రతినిధుల సమావేశం, విషయ నిర్ణయ సభ
ది. 6-5-72	ఉ॥ గం॥ 10.00 లకు మహాసభ ప్రారంభం
ప్రారంభకులు :	ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ పి. వి. నరశింహారావుగారు
అధ్యక్షులు :	సాంఘిక, సంక్షేమ శాఖామాత్యులు గౌ॥ శ్రీ మండలి వెంకట కృష్ణారావుగారు
పతాకోత్సవం :	ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జహాబ్ మహమ్మద్ ఇస్మాయిల్‌గారు
బహిరంగసభ :	ది. 6-5-72 సా॥ గం॥ 7-00 లకు "బహిరంగ సభ" గాంధీజీ మ్యునిసిపల్ హైస్కూలు ఆవరణలో

భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వాన వెనుకబడిన తరగతుల సముద్ధరణకు నవశకం ప్రారంభమైన రోజులివి. సాంఘికంగాను, ఆర్థికంగాను, రాజకీయంగాను, సాంస్కృతికంగాను అట్టడుగున పడివున్న వెనుకబడిన తరగతుల సమస్యలను కూలంకషంగా చర్చించి, వాటి పరిష్కారానికి నూతన కార్యక్రమం రూపొందించటంకోసం ఈ మహాసభ ఉద్దేశించబడింది. వ్యవధి లేనందువల్ల అందరికి ఆహ్వానాలు అందివుండకపోవచ్చు. ఇదే ఆహ్వానముగా భావించి ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాల నుండి వెనుకబడిన తరగతుల ప్రతినిధులు విరివిగా విచ్చేసి విషయ నిర్ణయ సభలో పాల్గొని తమ అమూల్యమైన సలహాలు, సూచనలు యిచ్చి, మహాసభలు జయప్రదం చేయగోరుచున్నాము ప్రతినిధుల వసతి, భోజన సదుపాయాలు ఏర్పాటు చేయబడును. మహాసభలకు రాగోరు ప్రతినిధులు నాల్గవ తేదీ లోగానే ఆహ్వాన సంఘమునకు తెలియచేయాలి. తమ తమ తీర్మానాలు కూడా నాల్గవ తేదీ లోగానే పంపాలి.

జై హిందు !!

ఇట్లు,

చదలవాడ వెంకట్రావు,

ఆహ్వాన సంఘాధ్యక్షులు,

గిరివీధి, సత్యనారాయణపురం, విజయవాడ-3.

ఫోన్ : 73430

విజయవాడ 1-5-72

1972 మే 2 మంగళవారం
శ్రీ పరీధావినామ సంవత్సర అధిక వైశాఖ బహుళ తదియ
తదియ: రా॥ 8-05 జ్యేష్ఠ: పు॥ 1-02
వర్జ్యం రా॥ 9-49 నుంచి 11-34 వరకు

1972 మే 3 బుధవారం
శ్రీ పరీధావి నామ సంవత్సర అధిక వైశాఖ బహుళ చవితి
చవితి: రా॥ 4-37 మూ॥ పు॥ 3-29
వర్జ్యం: పు॥ 1-38 నుంచి 3-23 వరకు
,, రా॥ 1-45 ,, 3-29 ,,

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

శుభసూచన

కీడెంచి మేలెంచమన్నారు కీడెంచిన తర్వాత కీడే జరిగితే, అందులో ఆశాభంగం పొందవలసినదేమీ వుండదు. అలా కాక, మేలే జరిగితే అది ఎంతైనా సంతోషించదగు విషయం కాగలదు

మ్యూరీలో ప్రధాని ఇందిర, ప్రెసిడెంట్ భుట్టోల ప్రత్యేక దూతలు జరిపిన చర్చల విషయంలో ఇంతే జరిగింది. ఈ చర్చలు ప్రతిష్టంభనలో పడకుండా, ఇంత సులభంగా, ఇంత శీఘ్రంగా ఫలించగలవని ఎవరూ ఆశించలేదు. అందుచేత అవి ఫలప్రదం కావడం, వాటిలో కొన్ని నిర్ణయాలు జరిగడం ఎంతైనా సంతోషించదగు విషయం.

ప్రధాని ఇందిర, ప్రెసిడెంట్ భుట్టోల శిఖరాగ్ర సమావేశానికి అజెండాను రూపొందించడానికి ఉభయదేశాల ప్రత్యేక దూతలు మ్యూరీలో సమావేశమయ్యారు. ఇందులో వారు కృతకృత్యులు కావడమే కాక, శిఖరాగ్ర సమావేశం ఇంచుమించుగా ఎప్పుడు జరగవలెనన్న విషయమై కూడా వారు అంగీకారానికి వచ్చారు. వారు అంగీకరించినదాని ప్రకారం శిఖరాగ్ర సమావేశం మే నెల చివరలోనో, జూన్ నెల ప్రారంభంలోనో జరగాలి.

ప్రత్యేక దూతల చర్చలు ఈ విధంగా ఫలప్రదం కావడం కడచిన పాతిక సంవత్సరాలుగా బద్ధవైరంతో కొనసాగుతున్న ఇండియా, పాకిస్తాన్‌ల సంబంధాలలో నిస్సంశయంగా ఒక కొత్త మలుపు. నిస్సందేహంగా ఒక శుభ సూచన.

కేవలం శిఖరాగ్ర సమావేశానికి అజెండాను రూపొందించగలగడమే ఈ శుభాభావానికి ఆధారం కాదు ప్రత్యేక దూతల చర్చల సందర్భంలో పాకిస్తాన్, ముఖ్యంగా దాని ప్రెసిడెంట్ భుట్టో, ప్రదర్శించిన సూత్రప్రాయ వైఖరి కూడా ఇందుకు కారణభూత మవుతున్నది.

ప్రెసిడెంట్ భుట్టోను స్వయంగా కలుసుకుని మాట్లాడిన భారత ప్రత్యేక దూత శ్రీ ఎ పి ధార్ న్యూఢిల్లీ తిరిగిరాగానే వెల్లడించినదాన్నిబట్టి కడచిన ఇరవై అయిదేళ్ళుగా ఉభయ దేశాల సంబంధాలను విద్వేషకలుషితం చేసిన విషాద చరిత్రను శాశ్వతంగా విస్మరించాలని ప్రెసిడెంట్ భుట్టో ఇచ్ఛను వాంఛిస్తున్నారు. ఉభయదేశాల ప్రజల మధ్య స్నేహం, సఖ్యత, సాన్నిహిత్యం నెలకొనాలని ఆయన కోరుతున్నారు.

ఇండియా పేరెత్తితేనే ఆగ్రహావేశాలతో చిందులుతొక్కే వ్యక్తి భుట్టో. విద్యేళ్ళ పాటు ఇండియాతో పోరాడగలమని శపథం చేసిన వ్యక్తి భుట్టో. ఇప్పుడు అదే భుట్టో వైఖరి నిత్యవైరంనుంచి శాశ్వత శాంతి సాధన దిశగా మారడం శుభసూచన కాదా? అతడు గడియకొక మాట మాట్లాడే చపలచిత్తుడన్న మాట నిజమైనప్పటికి, కడచిన ఇరవై అయిదేళ్ళ వృథా వైరంవల్ల తాము సాధించినదేమీ లేకపోవడమే ఆయనలో వివేకోదయానికి కారణమై వుండాలి.

అయితే, శుభ సూచన గోచరించినంత మాత్రాన శుభం చేకూరినట్టే ఆశలు పెంచుకొనడం కూడా తగదు. శ్రీ డి. పి. ధార్ హెచ్చరించినట్టు. ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య శాశ్వత శాంతి సాధనకు మరెంతో దూరం పయనించవలసివుంది. మరెన్నో ప్రయత్నాలు జరగవలసి వుంది.

పాక్ యుద్ధ ఖైదీల సమస్య శిఖరాగ్ర సమావేశంలో ప్రధాన చర్చనీయాంశం కానున్నది. ఈ సమస్య పరిష్కారానికి ముందు పాకిస్తాన్ బంగ్లాదేశ్‌ను ఒక సర్వ స్వతంత్ర దేశంగా గుర్తించవలసి వుంది.

ఇండియాపట్ల పాకిస్తాన్ వైర, విద్వేషాలకు ప్రధాన కారణం ఆది సృష్టించిన కాశ్మీర్ సమస్య భారత ఉపఖండంలో శాశ్వత శాంతి సాధన గురించి ప్రస్తావించడానికి ముందు పాకిస్తాన్ తాను సృష్టించిన ఈ సమస్యను తానే సమయింపజేయవలసి వుంది.

ఈ రెండు షరతులు పాకిస్తాన్‌కు ఒకంతట మింగుడుపడని చేదుమాత్రలే. కాని, స్వయంకృతాపరాధాన్ని మాపుకొనడానికి, వాటిని మింగడం మినహా పాకిస్తాన్‌కు మరొక మార్గం లేదు. న్యూఢిల్లీలో శిఖరాగ్ర సభకు సుమారు నెలరోజుల వ్యవధి వున్నది. తన దేశ ప్రజలనే కాక, తన దేశ రాజకీయాలలో ముఖ్యపాత్ర వహిస్తున్న సైనిక వర్గాలను కూడా ఇందుకు ఆయత్తం చేయడానికి ప్రెసిడెంట్ భుట్టో ఈ నెల రోజుల వ్యవధిని సద్వినియోగం చేసుకోగలడా?

బరోడాలో అగ్ని ప్రమాదం

ఆర్గురి దుర్మరణం

బరోడా, మే 1—

బరోడా నగరంలోని ఛోక్ హడి ప్రాంతంలో నేటి ఉదయం జరిగిన అగ్నిప్రమాదంలో ఆరుగురు సజీవంగా దహించుకొని పోయారు.

మూడంతస్థుల భవనం పూర్తిగా దగ్ధమైంది

పమీపంలోని ఇళ్ళకు మంటలు వ్యాపించక ముందే బరోడా అగ్నిమాపక దళం మంటలు ఆర్పివేసింది.

బొంబాయిలో అగ్ని ప్రమాదం: నల్గురి దుర్మరణం

బొంబాయి, మే 1— సెంట్రల్ బొంబాయిలో నిన్న తెల్లవారు ఝామున జరిగిన అగ్ని ప్రమాదంలో పెక్కు దుకాణాలు దగ్ధమైనాయి ఈ దుర్ఘటనలో నల్గురు మరణించారు

భార్య భర్త ఒక శిశువుతో సహా ఒక బిల్డింగ్‌లో ముగ్గురు సజీవంగా దహించుకొని పోయారు.

మందసలో 500 ఇళ్లు పరశురామ ప్రీతి

పెక్కలి, మే 1— మందస గ్రామంలో నిన్న జరిగిన అగ్నిప్రమాదంలో 500 ఇళ్లు దగ్ధమైనాయి,

కానపత్యుడు శ్రీ ఎమ్ తులసిదాసు డిప్యూటీ కాన్సిలర్ బి. ఓ హుటాహుటీగా అక్కడకు వెళ్ళి అత్యవసర సహాయపు ఏర్పాటు చేశాడు.

ఈ ప్రమాదంలో రెండు లక్షల రూపాయల మేరకు నష్టం వాటిల్లింది.

విదేశ యాత్రికులవల్ల నిరుడు 40 కోట్ల విదేశ ద్రవ్యం ఆదాయం

—అయిదవ ప్రణాళికలో క్రొత్త పథకాలు

న్యూఢిల్లి మే 1—

విదేశ యాత్రికుల రాక వల్ల 1971 లో ఇండియాకు 40 కోట్ల రూపాయల విదేశీ మారకపు ద్రవ్యం లభించింది.

వగటున ప్రతి యాత్రికుడు ఆహారం, వసతి, వినోదాలు, దేశంలో ప్రయాణాలు, వస్తువుల కొనుగోలు ముప్పుగురుపాటిపై 1368 రూపాయలు ఖర్చు పెట్టాడు.

ఐదవ ప్రణాళికలో చేర్చతగు పథకాలను వినోద యాత్రల ప్రోత్సాహానికి అవసరమైన వ్యవస్థను పటిష్ఠం చేయడానికి, యాత్రికులను హత్తుగా ఆకర్షించడానికి పథకాలను చేర్చేందుకు ప్రభుత్వం ఒక పరిశీలక బృందాన్ని నియమించింది.

1973 లో విదేశీయాత్రికుల సంఖ్య 1978 నాటికి పెరుగుతుందని, విదేశ ద్రవ్యం రాబడి కూడా పందికొట్ల రూపాయలకు పెరుగుతుందని అంచనా,

అయిదవ ప్రణాళికలో విలాసయాత్రలకు ప్రాధాన్యత లభిస్తుంది.

కొన్ని ప్రాచీన పూవస్తు ప్రాధాన్యతగల ప్రాంతాల పరిసరాలు ప్రాధాన్యతలను పరిరక్షించడానికి బృహత్ పథకాలను రూపొందిస్తారు.

ఈ పథకాలను రూపొందించడంలో సమితి వైజ్ఞానిక సంస్థ నిపుణుల సహాయం తీసుకొనాలని నిర్ణయించారు.

ఈ ప్రతిపాదనలో ఈ దిగువ ప్రాంతాలను చేర్చారు.

ఎలిఫెంటా గుహలు, అజంతా, ఎల్లోరా, శ్రీనాథ్ గయ, నలందా, రాజగిరి, కృష్ణ పగర, శ్రావస్తి పాట్నా.

బీజాపూరి దాదామి, పట్టాడ్కల్, హంపి బిజరహో, భువనేశ్వర్ పూరి, కోణార్క్.

ఈ ప్రతిపాదనను భారతీయ పురావస్తు పరిశోధన సంస్థ పరిశీలించి ఆమోదంకోసం ఆర్థిక శాఖకు పంపించింది.

పౌర విమానయాన శాఖ మంత్రి అధ్యక్షతన ఒక కమిటీని నియమించడానికి కూడా నిర్ణయించారు.

80 మంది బందిపోట్లు నేడు లొంగిపోగలరట

గ్వాలియర్, మే 1— సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాష్ నారాయణ్ ఎదుట రేపు సుమారు 50 నుంచి 80 మంది బందిపోటు దొంగలు ఆయుధాలను పరిత్యజించి లొంగిపోతారు.

మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథి కూడా ఈ సందర్భంలో హాజరవుతారు

హౌరా జిల్లాలో కొట్లాట

నలుగురికి గాయాలు

కలకత్తా, మే 1— హౌరా జిల్లాలోని అమ్తా ప్రాంతంలో తుపాకులతో, బాంబులతో రెండు వర్గాల కొట్లాడుకొనగా నలుగురికి గాయాలు తగిలినట్టు పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ పి. జి. భట్టాచార్య చెప్పారు,

గాయపడినవారిని ఆస్పత్రిలో చేర్చారు

రాష్ట్ర దేవాలయాలలో అవినీతి నిర్మూలన

ఏడాదిలోగా సాధించాలని మంత్రి దృఢదీక్ష

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విశాఖపట్నం మే 1—

ఒక ఏడాదిలోగా లంచగొండి అలవాట్లను రూపుమాపి దేవాలయాల నిర్వహణను జవితం చేయడానికి, ఆలయాలను సరైన పద్ధతిలో వుంచడానికి నిర్ణయించుకున్నట్టు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీ సిహెచ్. వి. పి. మూర్తిరాజు ప్రకటించారు.

సింహాచలం వద్ది తిరుమల తిరుపతి దేవస్థానంవారు నిర్మించే పత్రికాలయ అతిథి శాఖ మంత్రి శ్రీ ఎస్. సూర్యనారాయణరాజు నిన్న శంకుస్థాపన చేశారు. శ్రీ మూర్తిరాజు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. 18 గదులతో, రెండు అంతస్తులతో నిర్మించే ఈ పత్రికాలయానికి రెండు లక్షల యాభై వేల రూపాయలు ఖర్చు అవుతాయని అంచనా.

లంచగొండి తనం నిర్మూలన చాలా కష్టసాధ్యమైన విషయమని పేర్కొంటూ శ్రీ మూర్తిరాజు, ఇందుకు తంపడిన పక్షంలో, అవినీతి పరులు తనను తొలగించడానికి వెనుదీసి ఆలోచించగలరని అయినా తాను అందుకు కూడా సిద్ధపడివున్నానని, ఒక ఏడాదిలోగా పరిస్థితులు చక్కదిద్దాలని తాను కోరుకుంటున్నానని చెప్పారు

"నిర్మొహమాటంగా చెప్పాలంటే దేవాలయాల ధర్మకర్తలలో చాలామంది దేవుని సొమ్ము కైంకర్యం చేయడానికి ప్రయత్నిస్తున్నారు ఆ అవినీతి పనులలో అధికారులు వారికి కుమ్మక్కు అవుతున్నారు. దేవుని సొమ్ము తింటున్నందువల్ల వారు భగవంతుని నమ్ముతున్నారేమోనని ఆశ్చర్య పడుతుంటాను" అని హార్టిఫ్యాల్ మధ్య శ్రీ మూర్తిరాజు చెప్పారు.

ఉన్నతాధికారుల స్థాయిలో నీతి నియమాలు నెలకొనడం తాను అభిలషిస్తున్నానని, కమిషనర్ అనినంటు కమిషనర్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బచ్చిలంగా నీతిగా వుంటే మిగిలిన ఆలయ ఉద్యోగులు కూడా నీతిగా వుంటారని శ్రీ మూర్తి రాజు పేర్కొన్నారు.

రాజకీయాలతో సంబంధం లేని వ్యక్తులను దేవాలయాల ధర్మకర్తలుగా నియమించే ప్రతిపాదన పరిశీలనలో వుందని శ్రీ మూర్తిరాజు వెల్లడించారు.

సింహాచలం దేవస్థానాన్ని గురించి ప్రస్తావిస్తూ, దక్షిణ భారతదేశంలో తక్కువని శిల్ప సౌందర్యం వున్న కొన్ని దేవాలయాలలో సింహాచలం ఒకటని, ఆలయానికి మంచి ఆదాయం వస్తున్నా, యాత్రికులకు సౌకర్యాలు చాలా తక్కువని, ఆదాయంలో చాలా భాగం సింహాచలం చెరువుల ఖర్చు చేస్తున్నారని శ్రీ మూర్తిరాజు పేర్కొన్నారు.

పశ్చాత్తాపకి ఈ దేవాలయం తిరుమల తిరుపతి దేవాలయంతో పోటీ చేయగలదని, సింహాచలం లోని ఆలయ పాఠశాల విద్యార్థులకు మాసానికి 25 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని, అదే తిరుపతిలో 65 రూపాయలు ఇస్తున్నారని. ఇటువంటి విషయాలలో దేవాలయాలలో ఒకే రకమైన పద్ధతిలేదని ఆయన చెప్పారు.

విద్యార్థులకు ఇచ్చే బోర్డింగ్ గ్రాంటును వెంటనే 40 రూపాయలకు పెంచమని ఆయన అధికారులను ఆదేశించారు.

దిగువ సింహాచలంలో పత్రం నిర్మిస్తున్నందుకు టి.టి.డి. వారిని అభినందిస్తూ, కొండపైన కూడా ఒక పత్రం నిర్మించవలసి అవసరం వున్నదని శ్రీ మూర్తిరాజు చెప్పారు.

ఇక్కడ ఫైన్ ఆర్టు స్కూలును, వాస్తు పాఠశాలను ప్రారంభించే ప్రతిపాదనలను తాను పరిశీలించగలనని. కళలు, శిల్పం, దేవాలయాలు వీటిమధ్యసంస్కృతి సంగీతం, తదితర కళల మధ్య అవినాభావ సంబంధం కలదని, సింహాచలంలో కాని, విశాఖపట్నంలో కాని ఒక కళాధరాల వుండాలని శ్రీ మూర్తి రాజు చెప్పారు.

తొలుత ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ బలరామిరెడ్డి పలికలకు స్వాగతం చెప్పారు. జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎస్. నీలకంఠరాజు. టి.టి.డి. చైర్మన్ శ్రీ జి. రంగరాజు కూడా ప్రసంగించారు.

పది ఎకరాల భూమి, రెండు లక్షల పట్టణ ఆస్తి

గరిష్ఠ పరిమితులుగా విధించాలని మైసూరు ప్రభుత్వానికి పి. సి. సి. సూచన

బెంగుళూరు, మే 1—

మైసూరులో భూ సంస్కరణల అమలుకు కుటుంబానికి పది ఎకరాల భూమి, పట్టణ ఆస్తులకు రెండు లక్షల రూపాయలు గరిష్ఠ పరిమితిగా నిర్ణయించారు.

మైసూరు పి.సి.సి. ఈ మేరకు ఒక తీర్మానం చేసింది. తొలుతపై పరిమితినుంచి ఇచ్చిన మినహాయింపులను తొలగించి వారిని కూడా పరిమితి చట్టం క్రిందకు తేవాలని పి.సి.సి. రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది

ఇతర విధాలైన ఆదాయంగల వారికి. భూములు లేకుండా కానసం చేయాలని కూడా పి. సి. సి. ప్రభుత్వానికి సూచించింది.

ఏకగ్రీవంగా ఆమోదించబడిన ఈ తీర్మానం ముఖ్యమైనది అద్భుతమైనది అని ఒక సభ్యుడు వర్ణించారు.

ఈ మేరకు ఒక కానూన్ అసెంబ్లీలో జూలైలో చేయగలరని ముఖ్యమంత్రి పి సి సి అధ్యక్షుడు శ్రీ దేవరాజ్ అర్స్ పత్రికా విలేకరులతో చెప్పారు.

ప్రస్తుతం వున్న 27 ఎకరాల నుంచి పరిమితిని పది ఎకరాలకు తగ్గించడం వల్ల సుమారు పది లక్షల ఎకరాలు మిగులు భూమి లభ్యం కాగలదని ఆయన అన్నారు.

ప్రస్తుతం భూ సంస్కరణల చట్టంప్రకారం వున్న మినహాయింపులన్నీ రద్దు అవుతాయని రెవిన్యూ మంత్రి హెచ్. గౌడ చెప్పారు

ఈయన పి. సి. సి సమావేశంలో తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఈ తీర్మానానికి అన్నివైపులనుంచి మద్దతు లభించింది. ఈ విధమైన కానసంవల్ల చాల భూమి కోల్పోతామని చెప్పిన శ్రీ ఎమ్ వి కృష్ణప్ప కూడా తీర్మానాన్ని బలపరచారు.

అయితే ఈ పరిమితి విధింపుకు కొంత వ్యతిరేకత కూడా లేకపోలేదు.

ఈ చట్టం ఇప్పటినుంచి కాక, గడచిన నుంచి అమలులోకి వచ్చేటట్టు చూడాలన్న వలువురి నూచనను ముఖ్యమంత్రి అంగీకరించారు.

భూ కమతాల పరిమితి విధింపుకుముందు తగిన ఆర్థిక విధానాలను తయారు చేయాలని ఒక సభ్యుడు నూచించారు.

సి. పి. ఐ. లో రెండు కమ్యూనిస్టు కమిటీల విలీనీకరణ

మరి రెండు కమిటీల విలీనానికి యత్నం

విజయవాడ, మే 1— మే డే సందర్భంగా నేడు విజయవాడ సిటీ కమ్యూనిస్టు కమిటీ, కృష్ణం జిల్లాకా కమ్యూనిస్టు కమిటీ భారత కమ్యూనిస్టు పార్టీలో విలీనీకరణమయాయి

విజయవాడ కమిటీకి శ్రీ తమ్మిన పోతరాజు కృష్ణం జిల్లాకా కమిటీకి కానప పత్యుడు శ్రీ రజిత్ ఆ ఇంటివరకు సారథ్యం వహిస్తూ వచ్చారు.

వీరు 1967 లో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నుంచి బయటకు వచ్చి ప్రత్యేక శాఖలుగా పనిచేస్తూ వచ్చారు.

ఇప్పుడు ఈ విలీనీకరణ కార్యవర్గాలు, సర్వసభ్య సమావేశాలలో దర్పం పిదవ ఏకగ్రీవంగా చేసుకొన్న నిర్ణయం మేరకు జరిగింది.

జాతీయ, అంతర్జాతీయ విధానాలలో భారత కమ్యూనిస్టు పార్టి విధానాలు మార్క్సిస్టు లెనినిస్టు సూత్రాలకు కట్టుబడి వున్నాయని జాతీయంగా, అంతర్జాతీయంగా కమ్యూనిస్టు ఉద్యమంలో భాగస్వాములై, భారతదేశంలో నవనవమాన స్థానానికు, పోషిస్తున్న వ్యవస్థ నిర్మాణానికి శక్తివంతన లేకుండా కృషి చేయడానికి నిర్ణయించారంగా తాము ఈ విధంగా వచ్చినట్టు ఆ రెండు కమిటీలవారు నేడు విడుదలచేసిన సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు,

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం నిర్దేశించిన సాధారణ సూత్రాలకు అనుగుణ్యంగా మన దేశంలో వృత్తనాత్మకమైన నిర్ణయాలుచేసి నిర్దిష్ట అశయాలను సాధించే పైపు మార్గంగా భారత కమ్యూనిస్టు పార్టి ప్రయత్నాలు చేస్తున్నదని తాము విశ్వసిస్తున్నామని, అందుచేత, బలపడుతున్న పీడిత ప్రజల ఉద్యమాలకు మరింత ఊతం ఇవ్వడానికి ఎనాటికైనా చీలిపోయిన కమ్యూనిస్టు శక్తులు ఈ మార్గాన్ని అనుసరించక తప్పదని దేశంలోని కడచిన అయిదేండ్ల పరిణామాలు ఋజువు చేస్తున్నాయని వారు ప్రకటించారు.

వేడికక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో శ్రీ తమ్మిన పోతరాజు, శ్రీ రజిత్ అలి తమ శాఖల విలీనీకరణ విషయాన్ని ప్రకటిస్తూ, భారత కమ్యూనిస్టు పార్టి, మార్క్సిస్టు పార్టి మధ్య సయోధ్యకోసం తాము సర్వవిధాల కృషి సలుపుతామని వెల్లడించారు.

రాష్ట్ర కమ్యూనిస్టు పార్టి ప్రధాన కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ ఈ విలీనీకరణవల్ల తమ హృదయం వెలబుచ్చుతూ, నల్గొండ, విశాఖ జిల్లాల యూనిట్లనుకూడా పార్టిలో విలీనం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుపుతూ, అవి సంతంగం కాగలవన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

భారత కమ్యూనిస్టు పార్టి కేంద్ర కమిటీ సభ్యులు శ్రీ వీలం రాజశేఖర రెడ్డి గోష్ఠిలో పాల్గొంటూ ఈ విలీనీకరణతో ఎనిమిదేండ్ల క్రితం తిరిగి రాష్ట్రంలో కమ్యూనిస్టుపార్టి తన పూర్వపు బలాన్ని పుంజుకొన్నట్టు అవుతున్నదన్నారు.

శాంతి కార్యక్రమాల కొనసాగింపుకు దీక్ష

మేడే ప్రసంగంలో రష్యా ప్రెసిడెంట్ ఉద్ఘాటన

మాస్కో మే 1—

అన్ని దేశాల ప్రజల అవగాహనను, మద్దతును పొందిన శాంతి కార్యక్రమాలను కొనసాగించడానికి తమ దేశం కృతనిశ్చయంతో వున్నదని సోవియెట్ ప్రెసిడెంట్ పద్గోర్నీ ప్రకటించారు.

మే ఒకటవ తేదీ సందర్భంగా రెడ్ స్క్వేర్‌లో జరిగిన సమావేశంలో ప్రసంగంలో తమ విధానాలను, సిద్ధాంతాలను గురించి ఆయన పునరుద్ఘాటించారు.

అమెరికా గురించి కూడా ఈ ఉపన్యాసంలో ప్రస్తావన వున్నది అమెరికా దురాక్రమణపై జరుపుతున్న పోరాటంలో విజయాన్ని లావోస్ కంబోడియా ప్రజలు సంపూర్ణంగా సాధించాలన్న ఆశాభావం వ్యక్తం చేయబడింది.

346 బస్తాల బియ్యం అక్రమ రవాణా

చిత్తూరు జిల్లా సమీప గ్రామంలో లారీల పట్టివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 1— నెల్లూరు నుంచి 346 బస్తాల బియ్యం దొంగతనంగా రవాణా చేస్తున్న మూడు లారీలను విజిలెన్స్ వెల్ అధికారులు చిత్తూరు జిల్లా సిద్ధాపురం సమీపంలో శనివారం దు అటకాయించారు.

ఈ సందర్భంలో అయిదుగురిని అరెస్టు చేసినట్టు. రెండు లక్షల రూపాయలు విలువ చేసే లారీలను బియ్యాన్ని స్వాధీనం చేసుకొనినట్టు సూపరింటెండెంట్ శ్రీ గుడుపాడ రావు తెలియజేశారు.

నెల్లూరు పట్టణంలో అదేరోజున పరుగులు అమ్మకుండా దాచి వుంచిందుకు కంపెనీ నిర్వహించిన దరకంటె హెచ్చు దర అడిగినందుకు ఒక సిమెంట్ వ్యాపారస్థుని అరెస్టు చేశారు.

రెండు వేల రూపాయలకు పైగా విలువగల 187 బస్తాల సిమెంట్‌ను స్వాధీనం చేసుకొన్నారు.

బురుండీ మాజీ రాజు హత్య

బైరూమి (కిన్షా). మే 1— బురుండీ మాజీరాజు నిన్న హత్యచేశారు ప్రెసిడెంట్ మైకేల్ మికొంబెరాను పదవీచ్యుతుని చేయడానికి జరిగినసైనికతిరుగుబాటులో ఈహత్య జరిగింది.

గృహనిర్బంధంలో వున్న మాజీ రాజు విడుదల ప్రయత్నంలో హత్య జరిగినట్టు తెలుస్తున్నది.

రెండు వర్గాలు పోరాటానికి సిద్ధపడినవి రాజీకాన్ని బలపరచే వర్గం పైచేయికాదు లపై తిరుగుబాటుచేయగా రాజీకాన్ని వ్యతిరేకించేవారు రాజగృహంపై దాడిచేసి రాజును హత్యచేశారని బురుండీ రేడియో ప్రకటించింది.

జీవనాక్షరం

ఎంట్రెన్స్ పరీక్షా ఫలితాలు

ఆంధ్ర యూనివర్సిటీ ఎంట్రెన్స్ పరీక్షలు ఈ సంవత్సరం ఏప్రిల్ మూడవ తేదీనుంచి జరిగాయి. ఈ పరీక్షకు సంస్కృతం రెండు పేపర్లు తెలుగులో మూడు పేపర్లు వున్నాయి తెలుగులో రెండవ పేపరులో "మిత్రలాభము" కుమారవిజయము "విద్యార్థి వ్యాకరణము" వున్నాయి. పేపరులో "మిత్రలాభము" మాత్రమే వుండగా "మిత్రభేదము"లోని ప్రశ్నలు 20 మార్కులకు ఇచ్చారు అలాగే విద్యార్థి వ్యాకరణంలో లేని "తడువోజ"కు లక్ష్య లక్షణ సమన్వయం చేయమని "ముక్కంటి" పదానికి వ్యాకరణ కార్యాన్ని సాధించమని ఇచ్చారు ముక్కంటి పదం ఈ పుస్తకంలోనేలేదు విద్యార్థి వ్యాకరణంలో ఎనిమిది మార్కులు మిత్రలాభంలో 20 మార్కులు మొత్తం 28 మార్కులను విద్యార్థులు నష్టపోతారు.

సంస్కృతం రెండవ పేపరు అయిదవ ప్రశ్నలో భక్తు—ప్రశ్నే అధో రేఖాంకితాన్. కేషాంచిత్, తత్కర్ణం. విగ్రహవాక్యాని లిఖత" అని ఇచ్చారు. అనగా అయిదవ ప్రశ్నలో వ్రాయవలసిన విగ్రహవాక్యాలను అలుగిన ప్రశ్నలో ఆయా వాక్యాలలో అంతర్లీనంగా చేసిన వాటికి వ్రాయాలని అర్థం. ఈ ప్రశ్న దాదాపు మందికి అర్థంకాక పరిపరివారు తెలుగులో సంస్కృతం చేయమ అన్నదుచేసే ఈ ఎంట్రెన్స్ విద్యార్థులకు ఇటువంటి ప్రశ్నలు ఇచ్చి చికాకుపరచడం ఎంత వరకు సమంజసం?

పేపరును విషయం కూడా చాలా అయోమయంగావున్నది. "వ్యవహారపదార్థ" సంస్కృతం I పేపరులో వుంగా, ఇదే కథల "రత్నావళి" తెలుగు I పేపరులో వున్నది. తెలుగు I పేపరులో "శైలబాల" (కుమారసంభవం కథ కాళిదాసు) ఇదే కథగల, "కుమార విజయము" తెలుగు II పేపరులో వున్నది.

ఆంధ్ర సాంస్కృతిక చరిత్రకు, భాషకు సంబంధించి ఎన్నో పుస్తకాలు వస్తుంగా ఒకే కథగల ఈ పుస్తకాలే మరల వారికి పెట్టడం ఎందుకో తెలియడం లేదు.

తెలుగులో "రాజేంద్రవిజయము", "కాళహస్తీశ్వర శతకము", "శైలబాల", "పంతులు", "విద్య భాగంలోని పుస్తకాలు". ఇక వ్యాఖ్య అనవసరం.

ప్రతాప వెంకట కృష్ణశాస్త్రి.
తెనాలి, గుంటూరు జిల్లా.

సిటీ బస్సు కొత్త రూట్లు

విజయవాడ పట్టణం సిటీ బస్సులకు కొత్త రూట్లు ఇస్తున్నట్టుగా తెలుస్తున్నది.

లబ్బీపేటలో వున్నవారికి విజయవాడలోని మారవరం, సత్యనారాయణపురం మొదలైన కొన్ని ముఖ్యమైన ప్రాంతాలకు ఏ విధమైన సంబంధం లేకుండా వున్నది. అందుచేత పటమటనుంచి బయలుదేరే కొన్ని బస్సులకు బందరురోడ్డు, లబ్బీపేట, మొగల్రాజపురం రోడ్డు, కస్తూరి బాయిపేట, నీలకంఠపురం, ఎలూరు రోడ్డుమీదుగా మారవరం, సత్యనారాయణపురం, రైలు స్టేషనులకు రూట్లను ఇవ్వవలసిన కోరుతున్నాను.

అధికారులు ఈ సూచనను గమనించి ప్రయాణీకులకు సౌకర్యం కలుగ చేస్తారని ఆశిస్తున్నాను.

డాక్టరు ఎం రామమూర్తి,
లబ్బీపేట, విజయవాడ-10

బంగ్లాదేశ్‌పట్ల అరబ్ దేశాల వైఖరి

అబుస్ సమద్ అజాద్ వివరణ

న్యూఢిల్లి, మే 1— పెక్కు అరబ్ దేశాలు తమ దేశాలలో వున్న బంగ్లా పౌరులను స్వదేశం పంపడానికి లేదా అక్కడే వుండేటు అనుమతించడానికి అంగీకరించాయని బంగ్లా విదేశాంగ మంత్రి అబ్దుస్ సమద్ అజాద్ వెల్లడించారు.

ఈ దేశాలలో ఏవీకూడా ఇంతవరకు బంగ్లాదేశ్‌ను గుర్తించనప్పటికి, బంగ్లాదేశ్ వాస్తవికతను ఈ దేశాలు గుర్తించినట్టు ఈ పరిణామాన్నిబట్టి తెలుస్తున్నదని ఆయన ఒక ఇంటర్వ్యూ చెప్పారు.

కొన్ని పశ్చిమాసియా దేశాలు బంగ్లాదేశ్ వాస్తవికతను మాత్రప్రాయంగా గుర్తించినప్పటికి, ఆ విషయాన్ని బాహాటంగా ప్రకటించనందుకు ఆయన విచారం వ్యక్తం చేశారు.

ఈ తర్య ప్రాంతంలో శాంతి సాధించడానికి తాత్కాలం చేసేటట్టుగా పాకిస్తాన్‌ను ప్రోత్సహించినట్టు కాగలదని ఆయన అన్నారు.

మ్యూరీలో ఇండియా పాకిస్తాన్ చర్చలు

మాస్కో రేడియో ప్రకటన

మాస్కో మే 1— మ్యూరీలో ఇండో-పాకిస్తాన్ తర్చలు జయప్రదంగా ముగియడం గురించి. శిఖరాగ్ర సమావేశానికి ఉభయదేశాలు అంగీకరించడం గురించి సోవియెట్ సమాచార శాఖ ప్రకటించింది.

శిఖరాగ్ర సమావేశానికి అజెండా తయారు చేయడంలో ఇండియా, పాకిస్తాన్‌లు అంగీకరించినట్టు రేడియో మాస్కో ప్రసారాలలో వెల్లడించారు.

ఈ అంశం గురించి ఇంత త్వరగా వార్తాప్రసారం చేయడాన్నిబట్టి మ్యూరీ తర్చలవల్ల సోవియెట్ సంతృప్తి చెందినట్టు తెలుస్తున్నది.

స్వతంత్ర ప్రతిపత్తికోసం తమిళనాడు విజ్ఞప్తి

అర్థరహితమని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సేథి వ్యాఖ్య

భోపాల్, మే 1— రాష్ట్రానికి స్వతంత్ర ప్రతిపత్తి కావాలన్న తమిళనాడు విజ్ఞప్తి అర్థంలేకుండా వున్నదని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథి అన్నారు.

తమిళనాడు కాంగ్రెస్ ప్రాంతీయ మహాసభలలో ప్రసంగిస్తూ, తమిళనాడు ప్రభుత్వం మరిన్ని అధికారాలకోసమే విజ్ఞప్తిచేస్తూ వున్నట్టయితే, ముఖ్యమంత్రులకు ప్రధానంకంటె కూడా ఎక్కువ అధికారాలున్నాయన్న విషయం గమనించవలసి వుంటుందని ఆయన అన్నారు.

కేంద్రం బలంగా వుంటేనే రాష్ట్రాల మధ్య వివాదాలు పరిష్కారమవుతాయని ఆయన చెప్పారు.

వైద్య సంబంధమైన తాళపత్ర గ్రంథాల అనువాదం

శ్రీ మూర్తిరాజు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, మే 1— వైద్య విషయాలకు సంబంధించిన తాళపత్ర గ్రంథాలను అనువదించి, అందరి ప్రయోజనాల కొరకు వాటిని ప్రచురించడానికి ఇండియా మెడిసిన్ డిపార్టుమెంటు ప్రతిపాదిస్తున్నదని రాష్ట్ర దేవాదాయ, భారతీయ వైద్య శాఖల మంత్రి శ్రీ సిహెచ్. వి. పి. మూర్తిరాజు నిన్న ఇక్కడ వెల్లడించారు.

బాగా విలువైన తాళపత్ర గ్రంథాలను కలిగివున్నవారు తాళ్ళాలకంగానైనా వాటిని ఇవ్వడానికి ఇష్టపడని దోరణిని శ్రీ మూర్తి రాజు గుర్తించారు

వీరు సహకరించని పక్షంలో పురాతన కాలంనాటి వైద

మద్రాసు - కలకత్తా మధ్య కోయాక్సిల్ కేబుల్ లైన్

1974 మార్చి నాటికి పూర్తికాగలదట

మద్రాసు, మే 1—

మద్రాసు - కలకత్తా నగరాల మధ్య కోయాక్సిల్ కేబుల్ లైనును తంతి-తపాలాశాఖ ఏర్పాటుచేస్తున్నది. మద్రాసు, విజయవాడ సెక్షన్‌లో ఈ కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించడం జరుగుతుంది.

ఈ కోయాక్సిల్‌లైను మూడువేల టెలిఫోన్ చానల్స్‌కు ఉపయోగపడగల శక్తి కలిగి వుంటుందని, 1974 మార్చి నెలనాటికి దీని నిర్మాణం పూర్తి అవుతుందని ప్రాజెక్టుల జనరల్ మేనేజరు శ్రీ ఎస్. ఎస్. రంగనాథన్ తెలిపారు.

హిందుస్థాన్ కేబుల్స్ ఫ్యాక్టరీ ఉత్పత్తి పరిస్థితి గురించి ఆయన ప్రస్తావించి, అక్కడ పరిస్థితి మెరుగవుతోందని అన్నారు. మద్రాసు విజయవాడ సెక్షన్‌లో ఈ కార్యక్రమం ప్రారంభించే సన్నాహాలు జరుగుతున్నాయని, కేబుల్స్ ఫ్యాక్టరీనుంచి కేబుల్స్ రావడం ప్రారంభమైనదని శ్రీ రంగనాథన్ తెలిపారు.

మద్రాసు-కలకత్తా నగరాల మధ్య కోయాక్సిల్ లైను వేయడానికి సర్వే కార్యక్రమం పూర్తి అయినదని, కలకత్తా-కటక్ లైనుకు ముందు ప్రాముఖ్యం యివ్వడం జరిగిందని, ఈ లైనును 1975 వ సంవత్సరంలో వేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమం నిర్వహణకు కటక్‌లో ఒక డివిజనును ఏర్పాటుచేయడం జరిగిందని జనరల్ మేనేజరు తెలిపారు.

కలకత్తా-కటక్ కేబుల్ లైను నిర్మాణానికి వలసిన సామగ్రి సరఫరా ప్రారంభమయినదని కేబుల్స్ అందడమే తరువాయి అని అన్నారు.

విజయవాడ-కటక్ సెక్షన్‌లో 960 ఛానల్సు గల చిన్న సిస్టమ్ అని, ఈ కేబుల్ నిర్మాణం 1975 వ సంవత్సరంలో పూర్తి అవుతుందని తెలుస్తున్నది. భవనాల నిర్మాణం పూర్తికావలసిన పాదన సంపత్తి కొనడం ఆలస్యం ఇవ్వవలసి వున్నది అని ఆయన చెప్పారు.

సికిందరాబాదు- విజయవాడ లైనులో కోయాక్సిల్ లైన్ నిర్మాణానికి సంబంధించిన పని 1973 జూలై నెలలో పూర్తి కాగలదు. కేబుల్స్ అమర్చడం జరుగుతున్నది.

యంత్ర పరికరాలను ఇంకా ఎర్పాటు చేయవలసి వున్నది.

కోదాడు-ఖమ్మం, విజయవాడ-మచిలీపట్నాలకు సంబంధించిన రెండు బ్రాంచి లైన్ల నిర్మాణం పూర్తి అవుతున్నది. విజయవాడ-గుంటూరు మధ్య డ్రాప్ లింక్ ఎర్పాటు చేయడం జరుగుతుంది. ఈ లింక్ వలన విజయవాడ-గుంటూరుల మధ్య డ్రాప్ లింగ్ పద్ధతిని ఎర్పాటు చేయడానికి వీలు కలుగుతుంది.

ఇంకా నిర్మాణదశలో వున్న ఇతర మైక్రోవేవ్ ప్రాజెక్టులలో సికిందరాబాదు - పరంగిలు, సికిందరాబాదు - పూనా లైన్లు వున్నాయని శ్రీ రంగనాథన్ తెలిపారు.

మద్రాసు - తిరువన్ మధ్య మైక్రోవేవ్ లింక్ ఎర్పాటు చేయడానికి ఉత్తర్వులు యివ్వడం జరిగిందని, దీనికి సంబంధించిన సర్వే కొనసాగుతున్నదని ఆయన చెప్పారు.

'బ్యాంకి ఉద్యోగులను ప్రజలు ద్వేషిస్తున్నారు'

జాతీయ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఎప్రిల్ 30— ఆంధ్ర బ్యాంకిలో డ్యూటీ కాలంగా కార్మిక ఆందోళనకు ప్రోత్సాహం లేకపోవడం వల్ల. బ్యాంకి ఉద్యోగులు ప్రజల ద్వేషానికి గురౌతున్నారని బ్యాంకి ఉద్యోగుల జాతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. జె. దక్షిత్, ప్రధాన కార్యదర్శి శ్రీ పి. లక్ష్మీనరసయ్య గత రాత్రి తెలియజేశారు.

పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ వారు పై విషయం చెప్పారు.

ప్రజలను ఇబ్బందిపెట్టే అవసరం బ్యాంకి ఉద్యోగులకు లేదు. ఇతరులతో పోల్చి చూచినప్పుడు బ్యాంకి ఉద్యోగులకు ఎక్కువ వేతనం మంచి సర్వీసు పరిస్థితులు కలవన్న విషయం అందరికీ తెలుసు. ఆంధ్ర బ్యాంకిలో కార్మిక ఆందోళనవల్ల కియరింగ్ హౌస్ డ్యూటీ కాలంయూనివుండడం వల్ల రాత్రి ఆర్థిక నష్టం నేడు దెబ్బతిన్నదని వారు అన్నారు. పరుగులు రణాలకాలడం లేదు. కరువు పరిస్థితి అనాలోచిత కర్యవల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వారు తెలియజేశారు.

ఎక్కడ వున్న బ్యాంకి ఉద్యోగులసంఘాలైనా పూర్తిగా రాజకీయ పార్టీల. బయట వారి జోక్యం లేకుండా ఉండాలి, ఈ ఆందోళనకి ప్రధాన కారణం రాజకీయ పార్టీలేనని వారు చెప్పారు.

బ్యాంకులలోని ఉద్యోగుల హక్కులపట్ల, సంక్షేమం పట్ల సంఘాలు ప్రధానంగా శ్రద్ధ తీసుకోవాలి. రాజకీయ పార్టీల చేతులలో కీలుబొమ్మలుగా వ్యవహరించకూడదు. వారి రాజకీయ ఎత్తుగడలలో బ్యాంకి ఉద్యోగులు పావులుగా ఉపయోగపడడం తమకు ఇష్టం లేదని వారు చెప్పారు.

ఆంధ్ర బ్యాంకిలోని ఆందోళన త్వరలో పరిష్కారం కావాలని దేశవ్యాప్తంగా వున్న బ్యాంకి ఉద్యోగులందరూ ఆదుర్దాతో వున్నారని వారు అన్నారు.

బ్యాంకి ఉద్యోగుల జాతీయ సంఘం అఖిల భారత సంస్థ అని, దేశంలోని అన్ని బ్యాంకులలోని ఉద్యోగులకు తమ సంఘంలో సభ్యత్వం వుందని వారు చెప్పారు.

అజెండా లేకుండా శిఖరాగ్ర చర్చలు?

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఎప్రిల్ 30 — ఇండో-పాకిస్తానీల మధ్య ప్రత్యేక దూతల స్థాయిలో జరిగిన సమావేశం అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలో ఉర్దూల వివరాలు గాని, శిఖరాగ్ర సమావేశం ఎదుట వుంచే అంశాలుగాని లేవు. ఈ విషయాన్ని ఎందుకు రహస్యంగా వుంచుతున్నారు? శిఖరాగ్ర స్థాయిలో జరిగే చర్చలలో బంగ్లాదేశ్ సమస్య ఇమిడి వుండవచ్చునని అందువల్ల ఈ దశలో బంగ్లాదేశ్ ప్రభుత్వంతో చర్చలు జరపవలసివుందని వివరాలు తెలియజేయలేదని భావిస్తున్నారు. శిఖరాగ్ర సమావేశంలో తమ ప్రతినిధి పాల్గొనకుండా పైదీల సమస్య గురించి ఇండియా చర్చించకూడదని బంగ్లాదేశ్ ప్రభుత్వం పట్టుబడుతున్నది. ఢిల్లీ శిఖరాగ్ర సమావేశంలో షేక్ ముజిబుర్ రహమాన్ పాల్గొనడంవల్ల దుబోకు అత్యంతరం లేదని రేడియో పాకిస్తాన్ తెలియజేస్తున్నది. మరి ఒక మాటలో చెప్పాలంటే షేక్ ముజిబుర్ రహమాన్‌తో సంప్రతింపులు జరిపిన తరువాత శిఖరాగ్ర సమావేశంలో ఆయన పాల్గొనడానికి అంగీకరించిన తరువాత శిఖరాగ్ర సమావేశం అజెండా ప్రకటించవచ్చు.

ఇండియా - పాకిస్తాన్‌ల మధ్య శాశ్వత శాంతి స్థాపన ప్రధాన సమస్య. అందువల్ల ఈ సమావేశంలో కాశ్మీరీ సమస్య తప్పనిసరిగా ప్రస్తావనకు వస్తుంది. కాశ్మీరీ సమస్య విషయంలో స్పష్టమైన అవగాహన లేకపోతే ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య శాశ్వత శాంతి వుండదు. ఆ సమస్య ప్రస్తుతం భద్రతా మండలి ఎజెండా వున్నదని. పాత భద్రతా మండలి తీర్మానాలకు ఉభయులూ కట్టుబడి వుండాలని చెప్పి పాకిస్తాన్ ఆ సమస్యను వాయిదా వేయడానికి ప్రయత్నిస్తే ఇండియాతో శాశ్వత శాంతికి పాకిస్తాన్ ఇష్టపడడం లేదని స్పష్టమౌతుంది. ఇది క్లిష్టమైన పరీక్ష సమయం.

యుద్ధ ఖైదీల మార్పిడి, ఆక్రమిత ప్రాంతాలనుంచి ఉభయులు ఉపసంహరించుకోవడం వంటి ఇతర సమస్యలు అంత తీవ్రమైన సమస్యలుకావు. కాని కాశ్మీర్ విషయంలో సరిహద్దు పరిష్కారానికి చాలా ప్రాధాన్యత వుంది. ఇక్కడే పైదికుల ఉపసంహరణ పాకిస్తాన్ భవిష్యత్తు ఉద్దేశాలపై ఆధారపడి వుంటుంది.

దక్షిణవియత్నాంలో కమ్యూనిస్టుల జోక్యం

చైనా సమర్థన

హాంకాంగ్, ఎప్రిల్ 30 — దక్షిణ వియత్నాంలో ప్రస్తుతం జరుగుతున్న పోరాటంలో కమ్యూనిస్టులు పాల్గొనడాన్ని చైనా నేడు బహిరంగంగా సమర్థించింది.

"దక్షిణ వియత్నాంలోని తమ సోదర దేశభక్తులను సమర్థించే హక్కు ఉత్తర వియత్నాం ప్రజలకు వుంది"నని పీకింగ్ పీపుల్స్ డెయిలీ వ్యాఖ్యాత నేడు వ్రాశాడు. ఆ వ్యాఖ్యాన్ని పీకింగ్ రేడియో ప్రసారం చేసింది. న్యూచైనా వార్తాసంస్థకూడా ప్రకటించింది.

దక్షిణ వియత్నాంపై ఉత్తర వియత్నాం దాడి చేసిందని ప్రెసిడెంట్ నిక్సన్ చేసిన ఆరోపణలను ఆ వ్యాసంలో త్రోసిపుచ్చారు. వియత్నాం మొత్తం ఒకటేదేశం. దేశంలోని సగభాగంలోని వియత్నామీయులు రెండవ భాగంలో పోరాడడానికి వెళ్ళడాన్ని దాడిగా వర్ణించకూడదని ఆ వ్యాఖ్యాత వాదించారు.

ప్రధాని ఇందిరతో డి. పి. ధార్ భేటి

న్యూఢిల్లీ, ఎప్రిల్ 30— ఇస్లామాబాద్ నుంచి నేటి సాయంత్రం తిరిగి ఇక్కడికి వచ్చిన భారత ప్రభుత్వ ప్రత్యేక దూత శ్రీ డి. పి. ధార్ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో చర్చలు సాగించారు.

పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టోతోను, ఆయన దూతతోను జరిపిన చర్చల గురించి శ్రీ ధార్ ప్రధానికి వివరించారు.

మద్రాసు మే 1 — మద్రాసుకు 4,330 కి. మీటర్ల దూరంలోగల ఏలిప్సు అనే దీవులకు 14 డిగ్రీల ఉత్తర అక్షాంశం. 121 డిగ్రీల తూర్పు రేఖాంశంవద్ద ప్రధాన కేంద్రంభూప్రకంపనం ఎర్పడినట్లు ఉదయం ఇక్కడి వాతావరణ పరిశోధనాగారం నమోదు చేసింది.

హైదరాబాదు సందర్శన సందర్భంలో ప్రధాని ఇందిరాగాంధి రాజభవన్‌లో మహిళా శాసనసభ్యులను కలుసుకున్నప్పటి చిత్రం

విజయవాడలో చేనేత సప్తాహం

మంత్రి శ్రీ రాజారాంచే ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఎప్రిల్ 30 — ఆంధ్ర చేనేత సహకార సంఘం ఆధ్వర్యాన ఇక్కడి కంభాన క్లబ్ గ్రౌండ్స్‌లో 18వ అఖిల భారత చేనేత సప్తాహం సందర్భంగా ఏర్పాటైన చేనేత వస్త్ర ప్రదర్శనాన్ని ఆర్థిక మంత్రి శ్రీ అనగాని భగవంతరావు నేటి సాయంత్రం ఇక్కడ ప్రారంభిస్తూ, చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి ప్రస్తావించి వాటి పరిష్కారానికి ప్రస్తుత రాష్ట్రచేనేత పరిశ్రమల మంత్రి శ్రీ జి. రాజారామ్ కృషి చేస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యల పరిష్కారానికి కొన్ని సూచనలు చేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు ఆంధ్ర చేనేత సహకార సంఘం కోశాధికారి శ్రీ కానిన బసవరాజు అధ్యక్షత వహించారు.

తొలుత చేనేత సంఘం అధ్యక్షులు శ్రీ తిరువీధుల రామకృష్ణయ్య ముఖ్య అతిథులకు, పత్రికలకు స్వాగతం చెప్పి చేనేత పరిశ్రమ, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యలను వివరించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకునేటట్లు చూడాలని ఆర్థిక మంత్రి శ్రీ భగవంతరావుకు చేనేత పరిశ్రమ, సహకార స్థాక్టరీల శాఖల మంత్రి శ్రీ జి. రాజారామ్‌కు విజ్ఞప్తి చేశారు.

చేనేత పరిశ్రమకోసం ప్రారంభించిన పరి ఉత్పత్తి స్థాక్టరీని, అస్తులు అప్పులను ఆంధ్ర చేనేత సహకార సంఘానికి అప్పగించేసిన్నో మంగళగిరిలో ని సంస్థ చేనేత అభివృద్ధి కేంద్రంలోని భవనాలలో యంత్రాలను అమర్చి అరు నెలలోపుగా పరి ఉత్పత్తిని ప్రారంభించ వచ్చునని మూదిరదారు.

హైదరాబాద్‌లోని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యాలయానికు, పరిపాలనాలకు అవసరమయ్యే వస్త్రములను హైదరాబాదు కేంద్ర చేనేత సహకార సంఘంనుంచి అరీదుచేయవలెనని 1971 సెప్టెంబరులో జారీచేసిన ప్రభుత్వ ఉత్తరువును సవరించి ఆంధ్ర హైదరాబాదు చేనేత సహకార సంఘం నుంచి 2½ దామాషా ప్రకారం కొనుగోలు చేయవలసిందిగా డైరెక్టర్ ఆఫ్ ప్రింటింగ్ స్టేషనరీ శాఖను ఆదేశిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినట్లు చూడాలని మంత్రిని కోరారు.

పెద్ద పెద్ద పథకాలను రాష్ట్ర సంఘానికి అప్పగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ఎర్పాటువల్ల ప్రాథమిక సంఘాలకు ప్రయోజనం చేకూరుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

చేనేత సప్తాహ కార్యక్రమాన్ని మంత్రి శ్రీ జి. రాజారామ్ ప్రారంభిస్తూ, చేనేతవస్త్రాలను పరిధిగా జరిపుచేసి పరిశ్రమను ఇతోధికంగా ప్రోత్సహించవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

తొలుత శ్రీ తిరువీధుల రామకృష్ణయ్య చేనేత వస్త్రాల ఎగ్జిబిషన్ ఆవరణలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

చేనేత సహకార సంఘం మేనేజర్ శ్రీ జి. సూర్యం ప్రముఖులు పంపిన సందేశాలను చదివారు.

ప్రముఖుల ఉపన్యాసాల అనంతరం పద్మశ్రీ వేదాంతం సత్యనారాయణ బృందం వారి "ఉషాపరిణయం" నాటక ప్రదర్శనం జరిగింది.

మిజోరమ్ మొదటి మంత్రివర్గం

మే మూడవ తేదీన ప్రమాణస్వీకారం

ఐజ్వాల్, ఎప్రిల్ 30— కేంద్ర పాలిత ప్రాంతమైన మిజోరామ్ ప్రథమ మంత్రి వర్గం మే నెల మూడవ తేదీన ప్రమాణ స్వీకారం చేయడానికి శాస్త్రీయంగా నిశ్చయించినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. అగర్వాలా నేడు ప్రకటించారు.

లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎస్. పి. ముఖర్జీ మంత్రివర్గాన్ని ఎర్పాటుచేయవలసిందిగా మిజో యూనియన్ పార్టీ నాయకుడు శ్రీ చుంగాను ఆహ్వానించవచ్చు.

మొత్తం 30 మంది సభ్యులుగల అసెంబ్లీలో 21 స్థానాలు మిజో యూనియన్ పార్టీకి లభించాయి.

క్వాంగ్‌ట్రీ పతనం

(1 వ పేజీ తరువాయి)

కూడా అది కావాలి, అంతేకాదు, అది చిరకాలం వర్ధిల్లాలి.

"నేను, మొత్తం అమెరికన్‌లు యుద్ధానికి వ్యక్తి చెప్పాలని కోరుతున్నాము. అది ఒక పద్ధతిలో సిద్ధించినప్పుడే మన కోర్కె సఫలమౌతుంది. మరినదేళ్ళ లోపల మన కుమారులు, సోదరులు తిరిగి కలహించుకోకుండా చేయాలని మేము అభిలషిస్తున్నాం.

"వియత్నాంలో పైమానిక దాడులు ఉధృతమైనప్పటికీ, అమెరికా ఏ అగ్రరాజ్యం ఎన్నడు చూపనంత విగ్రహాన్ని ప్రదర్శించగలిగింది.

"యుద్ధానికి శాంతియుత పరిష్కారాన్ని కనుగొనే బిట్టం అమెరికా తన శాయశక్తులా కృషిచేసింది. ఉత్తర వియత్నాంలోని పైనిక లక్ష్యాలను దెబ్బతీయడానికి తన నౌకా, పైమానిక బలాన్ని ఉపయోగించడం అమెరికా కనీసధర్మం."

పారిస్ శాంతి చర్చలకు హానోయ్ ప్రతినిధి

పారిస్, మే 1— హానోయ్ పొలిట్ బ్యూరో సభ్యుడు లీడక్ థో వియత్నాం యుద్ధానికి శాంతియుతపరిష్కారాన్నిసాధించడానికి అమెరికన్ అధికారులతో కీలకమైన కొత్త రహస్య చర్చలను ప్రారంభించే నిమిత్తం నేడు ఇక్కడికి వచ్చారు.

సైగాన్ ప్రధాన స్థావరం కమ్యూనిస్టుల కైవసం

సైగాన్, మే 1—ప్రస్తుతం ముట్టడిలో వున్న క్వాంగ్‌ట్రీ నగరానికి ఉత్తరంగా సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో వున్న దక్షిణ వియత్నాం పైనిక స్థావరాన్ని కమ్యూనిస్టు సేనలు నిన్న రాత్రి ప్రొద్దుపోయిన తర్వాత స్వాధీనం చేసికున్నట్టు నేడు మిత్రరాజ్యాల పైనికాధికారులు తెలియజేశారు.

దీనితో ఉత్తర ప్రాంతంలో చివరి భాగాన గల రాష్ట్రరాజధాని నగరాన్ని కమ్యూనిస్టులు వశపరచుకొనడానికి మార్గం సుగమమైనట్టు పైనిక పరిశీలకులు భావిస్తున్నారు.

పెద్దఎత్తున అగ్నివర్షం కురిపిస్తున్న సమయంలో క్వాంగ్‌ట్రీ పైనిక స్థావరంనుంచి దక్షిణ వియత్నాం సైనికులు తమ ఆయుధాలు తమ అమెరికన్ సలహాదారులతో సహా నగరానికి ఉత్తరంగా సంహరించుకున్నారు.

నగరం సమీపాన ప్రధాన రక్షణ స్థావరంగా వున్న పైనిక కేంద్రంపై కమ్యూనిస్టు సేనలు కడచిన అయిదురోజులుగా పెద్ద ఎత్తున దాడి జరుపుతున్నాయి.

మిత్రరాజ్యాల పైనికాధికారులు ఈ విషయాన్ని తెలియజేస్తూ, క్వాంగ్‌ట్రీ స్థావరం నుంచి కొందరు అమెరికన్ సలహాదారులను తరలిస్తున్న అయిదు అమెరికన్ హెలికాప్టర్లలో రెండింటిని నగరానికి చేరేముందు కూల్చివేసినట్టు ప్రకటించారు.

క్వాంగ్‌ట్రీ రంగంలో కమ్యూనిస్టు దళాల పురోగతి

సైగాన్, మే 1—కమ్యూనిస్టు టాంకు దళాలు నిన్న క్వాంగ్‌ట్రీ నగరం శివార్లకి చొచ్చుకొని రావడంతో రాష్ట్ర రాజధాని నగరం పతనమయ్యే ప్రమాదం ఎర్పడినట్లు నిన్న ఇక్కడి పైనికవర్గాలు తెలియజేశాయి.

కమ్యూనిస్టు బలాలు కరవేగంతో ముందుకు వస్తున్నాయని, పరిస్థితి అధ్వాన్నమౌతున్నదని మిత్రరాజ్యాల పైనికాధికారి ఒకరు చెప్పారు.

అమెరికన్ సలహాదారులు ప్రభుత్వ బలాలను విడిచిపెట్టి, నిన్నార్తి నగరంలోని అమెరికన్ పైనిక స్థావరంలో మోహరించి వున్నట్లు పైనిక వర్గాలు తెలియజేశాయి.

కాగా, నిన్న ప్రారంభంలో క్వాంగ్‌ట్రీ దక్షిణంగా అయిదు మైళ్ళ దూరంలోవున్న ఒక పంటెన నుంచి దక్షిణ వియత్నాం పైనికులను పారద్రోలడానికి కమ్యూనిస్టు బలాలు రాకెట్లను ఉపయోగించినట్టు ఈ వర్గాలు ప్రకటించాయి.

రాజర్స్ ప్రకటన

శ్రీ రాజర్స్ తన ప్రకటనలో ఇంకా ఇలా తెలియజేశారు.

"నేను ప్రెసిడెంట్‌తో ఇప్పుడే మాట్లాడాను. మొన్న రాత్రి ఒక ప్రకటనలో తెలియజేసినట్టు అమెరికన్‌ల ప్రాణాలకు ముప్పు కలగకుండా అవకాశ మివ్వాలని ఆయన కృతనిశ్చయుడై వున్నాడు.

"అనుకున్న ప్రకారం సేనల ఉపసంహరణ జరపడానికి ఆయన నిశ్చయించుకున్నారు.

ప్రస్తుతం జరుపుతున్న ముట్ల వలితంగా కమ్యూనిస్టులు ఇంధనాగారం ద్వారా దక్షిణ వియత్నాం ప్రాంతాన్ని కబళించకుండా మాడడానికి అవసరమైన అన్ని పైనిక చర్యలను గైకొనడానికి ఆయన కంకణబద్ధుడై వున్నాడు".

శ్రీ రాజర్స్ సెనెటర్ ఫ్రాంక్ చర్చ్ సంస్థ నిర్వహించిన టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించాడు.

అమెరికా అవలంబించదలచిన ఇటి ద్విర పైఖరి గురించి తెల్పుతూ శ్రీ రాజర్స్ ఇంకా ఇలా అన్నాడు.

"పారిస్ శాంతి చర్చల ద్వారా ఒప్పందాన్ని కుదుర్చుకొనడం సాధ్య పడగలదని అమెరికా ఇప్పటికీ కొంత ఆశతో నేవున్నది. కమ్యూనిస్టులు రాయబారాల పట్ల శ్రద్ధ చూపితే, అమెరికా ప్రతిపాదనలు త్వరలోనే నిర్మాణాత్మకంగా సంభాషణలు సాగించగల స్థితిలోకి రాగలదు."

ఉత్తర వియత్నాంలో రెండు అమెరికా విమానాలకూల్చివేత

హాంకాంగ్, మే 1— ఉత్తర వియత్నాంలోని అక్వాంగ్‌ని రాష్ట్రంలో నిన్న రెండు అమెరికన్ విమానాలను కూల్చివేసినట్టు హానోయ్ వార్తాసంస్థ ప్రకటించింది.

ఎప్రిల్ 29వ తేదీన క్వాంగ్‌ని, గియా-రాష్ట్రాలపై దాడులు జరిపినప్పుడు మరి రెండు అమెరికా విమానాలను ఎగ్గొట్టినట్టు కమ్యూనిస్టు వార్తాసంస్థ తెలియజేసింది.

అయితే, పైలట్లకు ఎక్కడనిది ఇంకా వెల్లడికాలేదు. దీనితో ఉత్తర వియత్నాంలో నిర్విరామం చేసిన అమెరికన్ విమానాల సంఖ్య 3,524 కు పెరిగినట్టు హానోయ్ వార్తా సంస్థ పేర్కొన్నది.

సైగాన్ సేనల పలాయనం

సైగాన్, మే 1— కమ్యూనిస్టు సేనలు నుంచి దక్షిణ వియత్నాంలో ఉత్తరాన చివర చివరవున్న కీలకమైన రాష్ట్ర రాజధానినగరం క్వాంగ్‌ట్రీకి ప్రమాదం ముంచుకురావడంతో అక్కడినుంచి దక్షిణ వియత్నాం (సైగాన్) సేనలు ఖాళీ చేశాయి.

మిగిలిన అయిదు వేల మంది ప్రభుత్వ సైనికులు తాపేలా తప్పించుకోవడమా అన్న తీవ్ర ప్రయత్నాలలో వున్నారని 'హే' వద్ద నిన్న నేవియర్ పైనికాధికారులు ప్రకటించారు.

హెలికాప్టర్లలో అమెరికన్ సలహాదారుల తరలింపు

కమ్యూనిస్టులు చుట్టుముడిన క్వాంగ్‌ట్రీ నగరంనుంచి ఎలాగో సురక్షితంగా అక్కడి అమెరికన్ సలహాదారులందరినీ తరలించగలిగారు.

అయితే హెలికాప్టర్లలో తరలించిన సలహాదారు లెంతమందో యుద్ధరంగం వార్తలు వివరాలు తెలుపలేదు.

అసెంబ్లీ సభ్యత్వానికి కాంగ్రెసు సభ్యుని రాజీనామా

మైసూరు ముఖ్యమంత్రి ఎన్నికకావడానికి వీలుగా

బెంగుళూరు, మే 1— హుమ్నూర్ నియోజకవర్గం నుంచి ఎన్నికైన కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ డి. దేవరాజ్ అర్స్ తన శాసన సభా సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు.

ఆ నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ అసెంబ్లీకి ఎన్నిక కావడానికి వీలుగా తమ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చినట్టు శ్రీ గౌడ నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు.

కన్యాకుమారిజిల్లాలో నక్సలైట్లు అరెస్టులు

నాగర్‌కోయిల్, మే 1— నక్సలైట్లు అని అనుమానించబడ్డ 20 మందిని కన్యాకుమారి (తమిళనాడు) జిల్లాలో జరిపిన దాడులలో పోలీసులు అరెస్టు చేశారు.

మే దినోత్సవం రోజున వారు "పెద్ద ఎత్తున విద్రోహ చర్యలు"కు తలపడేందుకు పథకం వేశారని పోలీసులు చెప్పారు.

పుట్టుకతోటే గుండెలో లోపాలు

విశాఖపట్టణం, మే 1— శిశువు హృద్రోగంతో పుట్టకపోవచ్చును గాని, గుండెలో లోపాలు వుండవచ్చునని, ఈ విషయంలో తల్లిదండ్రులు, కుటుంబ వైద్యుడు జాగ్రత్త తీసుకోవాలని ఇక్కడి రింగ్ రోడ్ అనువత్రిలో పనిచేస్తున్న హృద్రోగ నిపుణుడు డాక్టర్ డి. వెంకయ్య చౌదరి అన్నారు.

నిన్నరాత్రి విశాఖపట్టణం రేడియో కేంద్రంలో మాట్లాడుతూ గుండెలోపాలు వున్నట్లు మూడు గుర్తులవల్ల తెలుస్తాయని పేర్కొన్నారు.

గుండెలో లోపం వున్న శిశువు వాక్కు, పెదవులు నీలంగా వుంటాయి. తరచుగా శ్వాసకోశ సంబంధమైన అటువ్యాధులు వస్తూ వుంటాయి. శరీరనిర్మాణంలో పరిణామం గా వుంటుంది. పాలు పట్టడంలో ఇబ్బందులు వస్తూవుంటాయి రొమ్ము స్వరూపం తిన్నగా వుండదు.

స్పెయిన్‌లో రేడియో స్టేషన్ ప్రేల్చివేత

అతివాదుల చర్య

మాడ్రిడ్, మే 1— అతివాద వర్గం వారు తుపాకి చూపి బెదిరించి స్పెయిన్‌లో మిక్కిలి అధునాతనమైన ఒక రేడియో టెలిఫోన్ రిలే స్టేషన్‌ను ప్రేల్చివేశారు.

మే ఒకటి సందర్భంగా వామపక్ష అల్ట్రాప్టుల ప్రోద్బలంతో జరిగిన పెక్కు సంఘటనలలో ఇది ఒకటి.

రేషన్ కార్డులపై చక్కెర, బియ్యం అమ్మకం

జనసంఘం నగరశాఖ కార్యదర్శి విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 1— చౌకధరల దుకాణాలలో రేషన్ కార్డుద్వారా చక్కెర, బియ్యం అభిస్తున్నాయనడం బూటకమని ఆరోపిస్తూ జనసంఘం నగర శాఖ కార్యదర్శి శ్రీ బంగారు లక్ష్మణ్ ఒక ప్రకటన చేశారు.

దుకాణదారులు ఒక వారం రోజులకు ఇచ్చే చక్కెర, బియ్యం మాత్రమే ఇచ్చి మిగతా మూడు వారాలని, పిల్లలకే నేనే మివతో ఇవ్వడంలేదని ఆయన పేర్కొన్నారు.

దుకాణాలలో పిర్యాదు పుస్తకాలు వుండాలని, విడుదల చేసిన సరుకు వివరాలను బోర్డుపై వ్రాసి వుంచాలని, తాత్కాలిక రేషన్ కార్డుల సానుభూతిత రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన అన్నారు.

రాయ్‌పూర్ పట్టణంలో నిషేధాజ్ఞల విధింపు

విద్యార్థుల ఆందోళన ఫలితంగా

రాయిపూర్, మే 1—

రవి శంకర్ యూనివర్శిటి పరీక్షలు వాయిదా వేయాలని ఆందోళన చేస్తున్న విద్యార్థులకు సంబంధించి దౌర్జన్య సంఘటనలు చెలరేగడంతో రాయ్‌పూర్‌లో నేటి నుంచి నెల రోజుల పాటు నిషేధాజ్ఞలు విధించారు.

విద్యార్థులు నేటి ఉదయం ప్రభుత్వ ఇంజనీరింగు కాలేజి తరగతి గదులను ముట్టడించారు. గంటన్నర విద్యార్థులు సబ్స్టేషన్ భవనంపైన, ఆర్. టి. సి. బస్సులపైన రాళ్ళు విసిరారు.

విధేయతతో పాటు శాంతి భద్రతలను విస్తారణకు, పరీక్షలు వాయిదా వేయాలని విద్యార్థులకు రక్షణ కల్పించడం కోసం చర్యలు గైకొంటున్నారని ఆయన చెప్పారు.

గత వారంలో బిలాస్‌పూర్‌లో కూడా నిషేధాజ్ఞలు జారీచేశారు

ప్రస్తుతం జరుగుతున్న ఆందోళన యూనివర్శిటీ అధికారులు దొంగ మార్కుల షీట్లు జారీచేశారన్న ఆరోపణకు సంబంధం వున్నదని తెలుస్తున్నది.

విద్యార్థుల అరెస్టు

కటక్, మే 1— అంబూర్ కాలేజి ప్రిన్సిపాల్ ఇంటిలో జరిగిన ప్రేలుడుతో సంబంధం వున్నదన్న ఆరోపణపై అరుగురు విద్యార్థులను అరెస్టుచేశారు.

ఈ ప్రేలుడు సంఘటనలో ఎవరికి గాయాలు తగలలేదు.

పాకిస్తాన్‌లో మేడే సెలవు

న్యూఢిల్లీ, మే 1— పాకిస్తాన్‌లో మొదటి సారిగా మే 1 ను ప్రభుత్వ పెన్షు దినంగా ప్రకటించారు.

ఈ సందర్భంగా భుట్టో ప్రత్యేక సందేశ మిస్తారని పాకిస్తాన్ రేడియో వెల్లడించలేదు.

రష్యాపట్ల చైనా సుహృద్భావం

పీకింగ్‌లో సోవియెట్ ప్రతినిధివర్గం పర్యటన

మాస్కో, మే 1— చైనాలో పర్యటించడానికిగాను రష్యన్ ప్రతినిధులకు పీకింగ్ ప్రభుత్వం ఆంగీకరించింది. పీకింగ్ ప్రభుత్వం ప్రకటించిన ఈ విషయానికి సోవియెట్ ప్రభుత్వం హర్షం ప్రకటించింది.

చైనాలో సాంస్కృతిక విప్లవం ప్రారంభమైనప్పటినుంచి రష్యాపట్ల చైనా సహృద్భావం, మర్యాదలతో ప్రవర్తించడం ఇదే మొదటిసారి అని ప్రావ్దా వ్యాఖ్యానించింది.

సుప్రీంకోర్టు తీర్పు

(1 వ పేజీ తరువాయి)

లకుండా పోయిందనీ పిటిషనర్లు వాదించారు.

1964 చట్టం, 1969 సవరణ చట్టాలు భూమి వ్యవసాయ సంస్కరణ అయినందున, చట్టాలకు అడ్డొచ్చే రాజ్యాంగం లోని 31 వ అధికరణ కల్పించగల రక్షణ ఇవ్వబడుతుందని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

1969 నాటి భూ సంస్కరణల సవరణ చట్టం విధించిన కమతాల గరిష్

స్వల్ప ఆదాయాలవారికి ఋణ విమోచన చట్టం

తీసుకురావడం అవసరమని వాణిజ్య పన్నుల శాఖఉద్యోగుల సభలో భగవంతరావుసూచన

("ఆంధ్రజ్యోతి" పత్రికి)

విజయవాడ, ఏప్రిల్ 30— మధ్యతరగతి, పేదవర్గాలకు చెందినవారు ముఖ్యంగా స్వల్పవేతనాలతో జీవితాలను గడుపుతున్న ఉద్యోగులు ధరల పెరుగుదల కారణంగా తలెత్తే ఆర్థిక ఇక్కట్లను తట్టుకోనలేక ఋణగ్రస్తులు అవుతున్నారని వారికి ఋణాలందని విముక్తి కల్పించడానికి వారుల ఋణవిమోచన చట్టాన్ని ప్రభుత్వం తీసుకురావలసిన అవసరం వున్నదని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ అనగాని భగవంతరావు నేటి సాయంత్రం ఇక్కడ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాలులో జరిగిన సభలో ప్రసంగిస్తూ అన్నారు.

నేటి సాయంత్రం ఇక్కడ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాలులో జరిగిన ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పన్నుల శాఖ ఎస్. టి. వోలు, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ మహాసభను ఆయన ప్రారంభిస్తూ ఈ సూచన చేశారు.

సభకు వాణిజ్య పన్నుల శాఖ గుంటూరు డివిజన్ డిప్యూటీ కమిషనర్ శ్రీ ఎస్. కృష్ణమూర్తి అధ్యక్షత వహిస్తూ వాణిజ్య పన్నుల శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి 1971-72లో 65 కోట్ల రూపాయల మేరకు ఆదాయం సమకూర్చిపెట్టిందన్నారు. ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడానికి 61 కోట్లు లక్ష్యంగా నిర్ణయించుకోవడం జరిగిందన్నారు.

తొలుత వాణిజ్య పన్నుల శాఖకు చెందిన జిల్లా ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు ముఖ్య అతిథిని పుష్పమాలాలంకృతుని చేశారు. రాష్ట్ర సంఘం అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుడు శ్రీ షేక్ హుసేన్ ఆర్థికమంత్రికి స్వాగతం తరపున సన్మాన పత్రం సమర్పించారు.

సభలో అతిథిమంత్రి శ్రీ అనగాని భగవంతరావు ఇంకా ప్రసంగిస్తూ ధరల పెరుగుదల నిరోధానికి ఆశించినంతగా కృషి జరగకపోవడం లేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇప్పుడు మన రాష్ట్రానికి అందు బాటులోవున్న వనరులు మన అవసరాలకు సరిపోవని ఆయన అన్నారు.

ఆర్థిక పరిస్థితి మెరుగు పరచుకోవడానికి ప్రభుత్వం తీసుకోవలసిన చర్యల గురించి తగు సూచనలు చేయాలని మంత్రి సభికులకు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంలో అధికారులకు, ఉద్యోగులకు సంప్రతింపులు జరపవలసి వస్తుందని ఆయన తెలియజేశారు.

విధి నిర్వహణలో మానవతా దృక్పథాన్ని అలవర్చుకోవలసిందని మంత్రి వాణిజ్య పన్నులశాఖ అధికారులకు, ఉద్యోగులకు సూచించారు. సన్మానపత్రంలో పేర్కొన్న అంశాలను పరిశీలిస్తానని ఆయన హామీ యిచ్చారు సభలో శ్రీయుతులు సి. సూర్యనారాయణ, వి. వి. సుబ్బారావు ప్రసంగించారు.

శ్రీ లక్ష్మణమూర్తి వందన సమర్పణ చేశారు. తర్వాత సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగాయి.

ఉదయం శ్రీ వి. గోపాలరావు సభకా నివర్తనచేశారు.

తర్వాత ప్రతినిధుల సమావేశం జరిగింది.

యాజ్డిక్ పరిస్థితి విషమం

గుజరాత్ నాయకుడు

అహ్మదాబాద్, ఏప్రిల్ 30— కొంత కాలంగా అస్వస్థుడైన గుజరాత్ నాయకుడు, వృద్ధుడు శ్రీ ఇందులాల్ యాజ్డిక్ ఆరోగ్య పరిస్థితి వేడు మరింత క్షీణించినట్లు వి. ఎస్. ఆసుపత్రి మెడికల్ బులెటిన్ తెలిపింది.

శ్రీ యాజ్డిక్ మూత్రపిండం సరిగా పని చేయకపోవడమే కారణం. డాక్టర్లు ప్రకటించారు. మెదడు జబ్బు మూలంగా గత మంగళవారంనాడు ఆయనను అస్పత్రిలో చేర్చారు.

శ్రీ యాజ్డిక్ గుజరాత్ రాష్ట్రం ఏర్పాటు కోసం సాగిన పోరాటానికి నాయకత్వం వహించినవారు.

వర్షపాతం సమాచార కేంద్రాలు

కలకత్తా, ఏప్రిల్ 30 — వర్షపాతం నమోదు. నదీప్రవాహం సమాచారం సేకరణకు దేశంలోని తూర్పు ప్రాంతంలోని వివిధ స్థలాలలో 12 కేంద్రాలను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర విద్యుత్, ఇరిగేషన్ శాఖల మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడిక్కడ చెప్పారు.

"జాతి శ్రేయస్సుకు వృత్తి గౌరవం అవసరం"

రాష్ట్ర రజకుల సభలో మహ్మద్ ఇస్మాయిల్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" పత్రికి)

విజయవాడ, ఏప్రిల్ 30— అఖిలభారత రజక మహాసంఘ మూడవ మహాసభ, రాష్ట్ర రజక జనసంఘం 24 వ వార్షిక మహాసభలు ఈ నెల 29, 30 తేదీలలో ఇక్కడ విజయవాడ కాకాని టీచర్స్‌గిల్డు హాలులో జరిగాయి.

నేటి ఉదయం స్థానిక కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుడు జనాబ్ షేక్ సంఘా సాహెబ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీ టి. నారాయణదాసు రజకవరకాన్ని ప్రతిష్ఠించారు. తర్వాత జరిగిన రాష్ట్ర రజకుల వేదాసంఘ ప్రతినిధుల సమావేశానికి రాష్ట్ర సంఘ అధ్యక్షులు శ్రీ చింపిరి మీరయ్య అధ్యక్షత వహించారు.

అహ్వానసంఘ అధ్యక్షులు శ్రీ కొత్తపల్లి నరసింహమూర్తి పతాకంకు స్వాగతం చెప్పారు. శ్రీ రొయ్యూరు వెంకయ్య సమావేశాన్ని ప్రారంభించారు. రాష్ట్ర సంఘ కార్యదర్శి శ్రీ ఆర్. శ్రీరాములు నివేదికను సమావేశానికి సమర్పించారు. తర్వాత సమావేశంలో జరిగిన తర్కలలో వివిధజిల్లా, తాలూకా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు. రాష్ట్ర సంఘానికి జరిగిన ఎన్నికలలో సంస్థ నూతన కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికయ్యారు.

అధ్యక్షులు శ్రీ మల్లంపల్లి దుర్గారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. శ్రీరాములు, ఉపాధ్యక్షులు శ్రీయుతులు వీరం పాండు మూర్తి, చక్రం మల్లయ్య, ఎస్. అప్పాసాయిలు, శేషనకుర్తి శ్రీరాములు, కోశాధికారి శ్రీ కొత్తపల్లి నరసింహమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు శ్రీయుతులు మందలపు అంజయ్య, కోరంగి అప్పారావు, ఎల్. వి. లింగమూర్తి, పొట్లచెరువు వీరాస్వామి.

రాష్ట్ర మహాసభ

సాయంత్రం జరిగిన మహాసభకు శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహిస్తూ రాష్ట్ర రజక సంఘ చరిత్రమనవస్త్ర ద్వారా జరిగిన కృషిని వివరించారు. రజకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యలను వారి కోర్కెలను విపులీకరించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ అధ్యక్షులు శ్రీ మహ్మద్ ఇస్మాయిల్ సభను ప్రారంభిస్తూ సమాజంలో ని ప్రతివ్యక్తి తన వృత్తికి విలువ ఇచ్చి గౌరవించినవాడే జాతి మొదలు వస్తుంది అన్నారు. ఎట్టి పరిస్థితులలోను తానుగా తనవృత్తిని న్యాయపరచుకొనడం కూడదు అని ఆయన చెప్పారు.

దుర్బల వర్గాలవారికి, వెనుకబడిన వర్గాల వారికి ప్రధాని ఇందిరాగాంధి నాయకత్వంలో న్యాయం చేకూరుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చింది 25 సంవత్సరాలు గడిచిపోయినవని ఇంతవరకు వెనుకబడిన వారి అంశం పాలనా తమగోన్నవారు ఉన్నారని అన్నారు. ఇప్పుడు శ్రీమతి ఇందిరాగాంధి దేశంలోని పేదవర్గాల జీవన పరిస్థితులు మెరుగుపర్చడానికి కృషిచేయడం ప్రారంభించారని ఆయన చెప్పారు.

పేదప్రజల జీవన పరిస్థితులు మెరుగు పర్చడానికి ప్రభుత్వం పెక్కు అభివృద్ధి పథకాలను అమలుపరిచే ఉద్దేశంలో వున్నదని అన్నారు. దేశాభ్యున్నతి సాధించడానికి ప్రభుత్వం చేసే కృషికి తోడ్పడవలసిందని ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

సభలో రాష్ట్ర మంత్రులు శ్రీ అనగాని భగవంతరావు, శ్రీ మండలి వెంకట కృష్ణారావు, తాపన సభ్యులు శ్రీ అక్కినేని భాస్కరరావు అఖిల భారత రజక సంఘం వాయకులు ప్రసంగించారు. అంతకు ముందు శ్రీ కొత్తపల్లి నరసింహమూర్తి అఖిల భారత రజక (ధోబీ) మహాసంఘం. ఆంధ్రప్రదేశ్ రజకుల పేదవారి సంఘాల సూతన కార్యవర్గాల పట్టుల పేర్లను ప్రకటించారు.

అఖిలభారత రజక మహాసభ నూతన కార్యవర్గం

విజయవాడ, ఏప్రిల్ 30— అఖిలభారత రజక మహాసభ మూడవ వార్షిక సమావేశం నిన్న ఇక్కడ సంస్థ అధ్యక్షులు శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు అధ్యక్షత ప్రారంభమైనది. నిన్న జరిగిన మహాసభకు 425 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోని ధోబీ కులస్తులను షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చి వారికి ధోబీ మాల్లు, ధోబీ ఘాట్‌లు ఇళ్ళు నిర్మించుకొనుటకు జాతీయమైన బ్యాంకులనుండి లోనులు మంజూరు అయ్యేటట్లు చూడాలని ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభలో ఒక తీర్మానం చేశారు.

సంస్థ మాజీ కార్యదర్శి శ్రీ యతిరాజులు మృతికి సంతాపం ప్రకటిస్తూ సానుభూతి తీర్మానాలు చేశారు సభలో శ్రీయుతులు ఎం. దాసు, పి. ఎస్. కొల్లు, ఎస్. పరదేశి, నారాయణదాసు ప్రసంగించారు.

అఖిల భారత రజక మహాసభ నూతన కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికయ్యారు:

అధ్యక్షులు శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు. ఉపాధ్యక్షులు శ్రీ మోహన్‌లాల్, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఎస్. దాస్, అసిస్టెంట్ సెక్రటరీ, జగదీప్ ప్రసాద్ సంయుక్త కార్యదర్శి శ్రీ హెచ్. ఎస్. హెడులాల్.

విజయవాడలో చేనేత వారోత్సవ సందర్భంలో స్టాల్స్‌లో గల వస్త్రాలను తిలకిస్తున్న ఆర్థిక మంత్రి శ్రీ అనగాని భగవంతరావు

"సంఘజీవిగా మానవుని సమగ్ర వ్యక్తిత్వం"

రూపుదిద్దుకోవాలంటే అభ్యుదయ వేదికలు అవసరమని శ్రీ ఆవులసాంబశివరావుఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" పత్రికి) విజయవాడ ఏప్రిల్ 30—

కేవలం ఆర్థికపరమైన మార్పులతో మనిషి ప్రగతికి సమగ్రత రాదని, మానవుడిని సమగ్రంగా రూపొందించే కార్యక్రమానికి పూనుకోవాలని, ఆర్థిక ప్రగతితోపాటు మనిషిని వివేకవంతుడుగా, ఉత్తమ సంఘజీవిగాచేసే నిర్మాణాత్మక కార్యక్రమాల అమలుకు "అభ్యుదయ వేదిక"వంటి సంస్థలు కావాలని హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఆవుల సాంబశివరావు నేటి సాయంత్రం "అభ్యుదయ వేదిక" ప్రథమ వార్షికోత్సవానికి అధ్యక్షత వహిస్తూ పేర్కొన్నారు.

హోటల్ నటరాజ్ రూఫ్ గార్డెన్‌లో జరిగిన ఈ వార్షిక సభ "ఆంధ్రజ్యోతి" సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు "శ్రీ శాపురా కవిత్వ తత్వం" పేరుతో అభ్యుదయ వేదికవారు ప్రచురించిన విశేష సంచికను ఆవిష్కరించారు.

శ్రీ శాపురా కవితా వైశిష్ట్యాన్ని గురించి పేర్కొంటూ శ్రీ సాంబశివరావు భారతీయ ప్రతిభ, ఆంధ్రతేజం-వీటిని ఉపయోగించుకుని శ్రీ శాపురా కవిత వ్రాశారని చెప్పారు.

జాతీయవాదిగా కవిత్వం రచించడం ప్రారంభించిన శ్రీ శాపురా, నేను ఒక్క మానవుడిని అనేస్థాయికి, అంతర్జాతీయ పెరిగారని, మానవులందరు ఒకటి, వారి ప్రాదేశిక సంస్కృతులు వేరుకావచ్చు కాని మానవత సంస్కృతి ఒక్కటేనని ఆయన బాటాడిని శ్రీ సాంబశివరావు పేర్కొన్నారు.

"మనిషి ఒకడు, మానవత ఒకటి, కాని అనేక అభ్యంతరాలు, అనేక అడ్డుగోడలు, ఆర్థిక వ్యవస్థ, కులాలు, మతాలు వారిని చీల్చివచ్చు, కాని ఇవి శాశ్వతమైనవి కావు, వీటిని అధిగమించి చూడగలిగితే విశ్వ మానవుని దర్శనమిస్తాడు' అని శ్రీ సాంబశివరావు చెప్పారు.

ఆలోచనా స్వాతంత్ర్యం, భావనా స్వాతంత్ర్యం అభ్యుదయానికి ఒక లక్షణమని పేర్కొంటూ ఒక దృక్పథానికి, ఒక ఆలోచనా సరళికి కట్టుబడి నడుస్తున్న సంస్థలు చాలా వున్నాయి. అభ్యుదయం పర్యవసానం ఏమైనప్పటికి. మంచి చెడులను వ్యక్తిగా ఆలోచించుకొని స్వతంత్రంగా నిర్ణయించుకొనగలగడమే అభ్యుదయమని శ్రీ సాంబశివరావు చెప్పారు.

అయిదువేల సంవత్సరాలనాటి అది సంస్కృతే ఈ నాటికీ ఆధారమని భావించవలసిన స్థితి వుంటే మనకు ప్రగతిలేదు. ముందుచూపు లేదు, భవిష్యత్తు లేదు' అని శ్రీ సాంబశివరావు చెప్పారు.

సమాజంలో వెనుకబడిన తనాన్ని ప్రస్తావిస్తూ శ్రీ సాంబశివరావు, వెనుకబడిన తరగతులవారు తిరిగి తాము ఒక ప్రత్యేక తరగతికి చెందినవారుగా భావిస్తున్నారు తలపిస్తున్నదని, మానసికమైన వెనుకబడిన తనాన్ని వారినుంచి తొలగించాలని, అభ్యుదయ వేదిక ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టి జయప్రదం కావాలని తాను ఆశిస్తున్నట్లు చెప్పారు.

అంతకు ముందు 'శ్రీ శాపురా కవిత్వ తత్వం' అన్న పుస్తకాన్ని శ్రీ నార్ల వెంకటేశ్వరరావు ఆవిష్కరిస్తూ మరణానంతరం కూడా దేదీప్యమానంగా వ్యక్తి శ్రీ శాపురా అని ప్రకటించారు.

శ్రీ శాపురా కష్టంలో పెరిగిన శిష్టత్వం పెంచుకున్నారని, తాను విశ్వసనుడినని చెప్పుకున్నారని, అదే మనకు ఆదర్శం కావాలని, అడుగోడలు తొలగి, కులమతభేదాలు పోయి 'ఈ ఇల నా ఇల' అని ప్రతి ఒక్కరిలో భావన ప్రబలాలని, విశ్వసృష్టిని అర్థంచేసుకోవాలని, ఇదే శాపురా ఇచ్చిన సందేశమని శ్రీ నార్ల చెప్పారు.

"శ్రీ శాపురా కవిత్వ తత్వం" అన్న అంశంపై ప్రసంగిస్తూ శ్రీ జి. వి. కృష్ణారావు అన్వయం లేదికాని, భావం అర్థం కాదికాని శ్రీ శాపురా కవిత్వంలో లేదని, మహత్తరమైన కవితాశక్తి ఆవహించి ప్రేరేపించి కవిత్వాన్ని పలికించేదని ఆయనను ద్వేషించినవారుకూడా ఆయన కవిత్వాన్ని ప్రేమించేవారని చెప్పారు.

తనని తాను విమర్శించుకునే తత్వం శ్రీ శాపురా కవిత్వంలో వుందని, అనంత విశ్వంలో తాను చాలా అల్పుడినని భావించే తత్వం ఆయన కవిత్వంలో వుందని శ్రీకృష్ణారావు చెప్పారు.

'నేటి వ్యవస్థలో. సాంస్కృతిక, సాంఘిక, సాహిత్య సంస్థల బాధ్యతలు' అన్నఅంశంపై ప్రసంగిస్తూ శ్రీ చెరుకుపల్లి పట్టాభిరామయ్య కొత్తని స్వీకరించేముందు పాత దానిలో వున్న మంచిని గ్రహించాలని చెప్పారు.

తొలుత శ్రీ వి. లక్ష్మణరెడ్డి అతిథులను అభ్యుదయవేదిక మాజీ, ప్రస్తుత అధ్యక్షులను పరిచయం చేశారు.

అభ్యుదయ వేదిక ప్రధాన కార్యదర్శి శ్రీ అజంసుమిల్లి పూర్ణచంద్రరావు వేదిక సమర్పిస్తూ రాసున్న సంవత్సరంలో సంస్థ తలపెట్టిన కార్యక్రమాలను వివరించి పౌరుల సహకారం అర్థించారు.

శ్రీ యం. యస్. గుప్తా వందన సమర్పణతో సభ ముగిసింది.

రాశిఫలం

2-5-1972 మంగళవారం

1894 శక వైశాఖ 12

రాహుకాలం: పా॥ 3.0 ల 4.30.

యమగండం: ఉ 1.30 ల 3.0 వ 9.0 ల 10.30.

దుర్ముహూర్తం: ఉ॥ 8.16 ల 9.17 దు. రా 11.29 ల 12.20.

తిథి: పంచమి రా 3.5 జ్యేష్ఠ మధ్యాహ్నం 1.6 రా 9.48 ల 11.33.

సకుటుంబ క్రయవిక్రయాలకు, శస్త్రచికిత్సలకు శుభం. ప్రయాణాలకు అశుభం. విద్యార్థులను కొనడానికి పల్లానికి. వ్యవసాయ పరికరాలను అమ్మడానికి. కొనడానికి శుభం. కొన్ని ప్రాంతాలలో వర్షం పడుతుంది. దరలు మాంద్యం.

ఈ నాడు జన్మించిన వాడు అక్రమంగా ధన సంపాదన చేసే వాడు. స్వార్థపరులు అవుతాడు.

మేషరాశి: ప్రధాన సమస్యలను మధ్యాహ్నానికి పరిష్కరించడం ఉచితం. ఖర్చులు పెరుగుతాయి. సంతానానికి అనారోగ్యం, వృత్తిలో అసౌకర్యం.

వృషభం: ప్రధాన సమస్యలను ఉదయం పరిష్కరించడం శుభం. ధనలోపం లేదు. వృత్తిలో, ఉద్యోగంలో తగినంత ప్రోత్సాహం. సంతానానికి సుఖం.

మిథునం: అష్ట సంబంధమైన తర్కలలో అసుఖాలు. వృత్తిలో ప్రోత్సాహం, ఆదరణ, విద్యలలో ప్రోత్సాహం. శాంతిసుఖాలు హెచ్చు.

కటకం: భాగస్తులతో వ్యాపార సౌఖ్యం, సంతానానికి ఆరోగ్యం, ప్రేమ్యులేమన. లాభాలలో అసౌఖ్యం. ప్రయాణాలలో నష్టం.

సింహం: పనులలో ఆటంకాలు, ధన లోపం లేదు. ఆస్తి, విద్యా సమస్యలలో అశాంతి.

కన్య: ప్రధాన సమస్యలను ఉదయమే పరిష్కరించడం సుఖం. కుటుంబంలో సుఖం. వృత్తిలో ఉద్యోగంలో శాంతి, ధనాదాయం సామాన్యం.

తుల: కుటుంబంలో శాంతి, ఉద్యోగంలో, వృత్తిలో సౌకర్యం, వ్యాపారంలో భాగస్తులతో సుఖం. మిత్రుల కాలం.

వృశ్చికం: ప్రయాణం ఉపకరించదు. కుటుంబంలో శాంతి తగ్గుతుంది. భాగస్తులతో వివాదం. ఉద్యోగంలో అధికారుల విరోధం. విద్యలకు ఆరోగ్యం

ధనస్సు: వృత్తిలో సుఖం, భాగస్తులతో సఖ్యత ప్రధాన సమస్యను పాయంత్రం పరిష్కరించడం శుభం, వినోదాలు, కుటుంబ కలహాలు.

మకరం: ప్రధాన సమస్యను ఉదయమే పరిష్కరించండి. వృత్తి ఉద్యోగంలో సుఖం. కుటుంబంలో శాంతి, సామాన్యదినం.

కుంభం: కుటుంబంలో సౌఖ్యం. ధన సంబంధమైన తర్కలో లాభం. విద్యలో మాంద్యం, వృత్తి ఉద్యోగాలలో సౌకర్యం.

మీనం: కుటుంబంలో శాంతి తగ్గుతుంది. ప్రయాణాన్ని వాయిదా వేయడం ఉచితం. విద్యలకు ఆరోగ్యం, వృత్తి, ఉద్యోగాలలో అశాంతి.

—చల్లావారు

శ్రీ తుర్లపాటి కుటుంబరావుకు సన్మానం

"వ్యాస విద్యా విశారద" బిరుదుపొందిన సందర్భంగా

("ఆంధ్రజ్యోతి" పత్రికి)

విజయవాడ, ఏప్రిల్ 30— ప్రముఖ పత్రికా రచయిత శ్రీ తుర్లపాటి కుటుంబరావుకు మద్రాసులోని సాహిత్యాశ్రమం 'వ్యాస విద్యా విశారద' బిరుదు ప్రదానం చేసిన సందర్భంగా స్థానిక రోటరీ అడిటోరియంలో వివిధ సంఘాలు ఆయనను నేటి రాత్రి ఘనంగా సన్మానించాయి.

సన్మాన సభకు శాసనసభ స్పీకరు శ్రీ రంగారెడ్డి అధ్యక్షత వహించారు.

తొలుత అహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ వరీద్ హుస్సేన్ ప్రసంగిస్తూ మద్రాసులోని సాహిత్యాశ్రమం ఇప్పటి వరకు నలగురు ఆంధ్రులకు మాత్రమే బిరుదులు ఇచ్చిందని వారిలో తుర్లపాటి ఒకడుకావడం దాని గర్వకారణమని అన్నారు. ఆయన పుస్తకాలను ప్రభుత్వం గుర్తించాలని కోరారు.

శ్రీ రంగారెడ్డి అధ్యక్షోపన్యాసంచేస్తూ తుర్లపాటి అనేక పత్రికలలో వ్యాసాలద్వారా ప్రజలకు చిరపరిచితులయ్యారని అన్నారు. ఆయన మరిన్ని రచనలు చేయగలరన్న ఆకాంక్షను వ్యక్తపరచారు.

సంఘంలో అనేకవిధ సహకారాలు రచనలు తుర్లపాటి చేయగలరని ఆయన ఆశించారు. భారతీయ చలన చిత్రాల అవార్డు కమిటీకి సభ్యుడుగా ఎన్నికైనందుకు అభినందించారు.

సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ మండలి కృష్ణారావు ప్రసంగిస్తూ ఆయనకు ఈ బిరుదు లభించినందుకు అభినందించారు. ప్రజలు సోవరిశంపత్తుకు వాగిపోతున్నారని, తుర్లపాటి తన రచనల ద్వారా ప్రజలను అదే పథంలో ముందుకు తీసుకుపోగలరన్న ఆశను వ్యక్తపరచారు. రచనలు ప్రజలకు ఉత్తేజం కల్పించేవిగా ఉండాలని ఆయనసూచించారు. చలనచిత్ర రంగాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ సమాజంలోని ప్రతిరంగంలోనూ మార్పు వుండాలని. మార్పులేనిదే పురోగతి వుండదని కనుక మారుతున్న వ్యవస్థ దృష్ట్యా చలన చిత్రాలుకూడా మారాలని మంత్రి అన్నారు.

తర్వాత పిలింఫన్స్ అపోసియేషన్ కు చెందిన వివిధ శాఖల శ్రీ తుర్లపాటికి పూలమాలలు వేశాయి. అనంతరం ప్రముఖులు పంపిన సందేశాలను శ్రీ జె. సౌమిత్రి చదివారు.

పద్మశ్రీ అయ్యంకి వెంకట రమణయ్య కూడా సభలో ప్రసంగించారు.

తర్వాత శ్రీ కొట్రగుడ నర్సయ్య ప్రసంగిస్తూ, లోపాలు ప్రజలలోను, నాయకులలోను వుంటాయని. అయితే ప్రజలమధ్యనే నాయకులు ఉత్తేజపరచాలని అన్నారు. ప్రస్తుతం అభివృద్ధిచెందుతున్న ఈ రోజులలో కంప్యూటర్స్ నిర్వహిస్తున్న పాత్ర ఎక్కువని మేధావులకు ప్రాధాన్యత ఇవ్వడంలేదని అన్నారు.

శ్రీ దాశరథి కుమారి నిర్మలా లక్ష్మి కూడా ప్రసంగించారు.

తమకు జరిగిన సన్మానానికి శ్రీ తుర్లపాటి ఆదిరీతిని సమాధానం చెప్పారు.

తదుపరి శ్రీ వల్లభనేని లక్ష్మీదాసు వందన సమర్పణ చేశారు.

ఒంగోలు ఆంధ్రా బ్యాంకి ఉద్యోగుల రిలే నిరాహారదీక్ష

ఒంగోలు, మే 1 — ఆంధ్రప్రదేశ్ బ్యాంకి ఉద్యోగుల సంఘం నాయకుడు డాక్టర్ రాజహమీదూర్ గౌడ్ చేస్తున్న సమ్మెకు సానుభూతిగా ఒంగోలు ఆంధ్రా బ్యాంకి ఉద్యోగులు శ్రీ వై. గోపాలకృష్ణమూర్తి, శ్రీ ఎం. ఆంజనేయులు నేడు రిలే నిరాహారదీక్షను కొనసాగించారు.

భూకమతాల గరిష్ఠ పరిమితిపై ఇక వాదోపవాదాలకు స్వస్తి

ప్రజలకిచ్చిన హామీలను కాంగ్రెస్ అమలుజరపగలదని కేంద్ర మంత్రి వాగ్దానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30—

భూకమతాల గరిష్ఠ పరిమితి గురించి ఇప్పటికి పదేళ్ళుగా సాగుతున్న వాద వివాదాలు. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో యిచ్చిన హామీలను అమలు జరపాలని పట్టుబడుతున్న వారికి అనుకూలంగా ముగియవచ్చునని తెలుస్తున్నది.

నేడిక్కడ సమావేశమైన పీసీయుర్ ఎ. ఐ. సి. సి. వ్యవసాయాలకు కేంద్ర ఆహార శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఈ విషయమై హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది.

భూకమతాల గరిష్ఠ పరిమితి గురించి పార్టీ ఎన్నికల ప్రణాళికలో చెప్పిన మాటలను నిస్సంశయంగా పోవాలని తమ మంత్రిత్వశాఖ ఉద్దేశించలేదని ఆయన పీసీయుర్ వాయకులకు తెలిపారని తెలియవచ్చింది.

నేటి సమావేశానికి శ్రీ అహ్మద్‌తోపాటు హాజరైనవారిలో శ్రీయుతులు ఎ. పి. షిండే ఉమాశంకర్ దీక్షిత్, డాక్టర్ శంకర్ దయాల్ శర్మ, చంద్రజిత్ యాదవ్‌కూడా వున్నారు. చిన సంఘం పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు.

పార్లమెంట్‌లో పాగుచేసే భూములపై పది నుంచి 18 ఎకరాలు పరిమితిగా నిర్ణయిస్తూ కేంద్ర భూసంస్కరణల సంఘం "ప్రభుత్వపు నీటి వనరులనుంచి" అన్న మాటలు ఉపయోగించిందా అన్న అంశంపై ఈ వివాదం తలెత్తింది.

ఈ కమతాల పరిమితి తగ్గింపును వివరం చేయాలని ప్రయత్నిస్తున్నవారు ప్రజలు పేదవర్గాల సాగుక్రింద వున్నభూమిని పరిమితి నుంచి మినహాయించాలని వాదిస్తున్నారు.

ఈ వివాదం దురదృష్టకరమైనదని శ్రీ అహ్మద్ వర్ణించారు.

కమిటీ నివేదిక లోగడ అనుసరిస్తున్న ఒక అవగాహనను బట్టి జరిగిందని ఆయన చెప్పారు.

తమిళనాడు వైఖరి

కోయంబత్తూరు, ఏప్రిల్ 30— తమిళనాడులో భూసంస్కరణలు అమలు జరిపేందుకు, తదంలో లోపాలను తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకోనున్నదని ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడు ప్రకటించారు.

గరిష్ఠ పరిమితి క్రిందకు దేవాలయ, ట్రస్టుల భూములనుకూడా తీసుకురావాలా లేదా అన్న విషయమై ప్రభుత్వం నిర్ణయిం

న్యూఢిల్లీ, మే 1— పాకిస్తాన్, చైనాసామర్థ్య కొత్త పరిహద్దు వాణిజ్య ఒప్పందం చేసుకునే విషయమై రెండు దేశాల ప్రతినిధులు మే మూడవ తేదీన గిరిజిలో సంప్రతింపులు ప్రారంభించాలని పాకిస్తాన్ రేడియో మన్న సాయంత్రం ప్రకటించింది.

బంగ్లాలో పెను తుపాను

200 మంది దుర్మరణం

ఢాకా, ఏప్రిల్ 30— బంగ్లాదేశ్‌లోని పైమిసింగ్ జిల్లాలో విస్తృతంగా వీచిన పెను తుపానువల్ల 200 మంది దుర్మరణం పాలయ్యారు. మరి అనేక వందలమంది గాయపడ్డారు.

తుపానువల్ల ఆస్తి, పంటలకు ఎక్కువ నష్టం జరిగినట్లు తొలివార్తలనుబట్టి తెలుస్తున్నది.

అదే ప్రాంతంలో మరి మూడు గ్రామాలలో వీచిన పెనుతుపానువల్ల వందమందికి పైగా గాయపడ్డారు. అందులో కొందరి పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

కేంద్రంచే చక్కెర ధర హెచ్చింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30— చక్కెర ధరను క్వింటాల్ 190 నుంచి 200 రూపాయలకు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నేడు ఒక నిర్ణయం చేసింది. ఈ నిర్ణయం నేటి రాత్రి నుంచి అమలులోకి వస్తుంది.

ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ

క్యాంప్ ఆఫీసు: దిల్‌కుష: హైదరాబాద్-4

టెండరు నోటీసు

No. APAU/UE/Gen/Ten/ 11/72-73 Date: 13-4-1972

దిగువ తెలియపర్చబడిన పనులు చేయుటకుగాను రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వము, లేదా లైసెన్సు పొందిన కాంట్రాక్టర్లు మరియు ప్రస్తుత పనిలో వున్న సంస్థలు మరియు ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్శిటీయొక్క పనులు నిర్వహించుచున్న కంట్రాక్టర్లు నుండి సీలుకవరులో వున్న టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 'దిల్‌కుష' పోర్టుకు హైదరాబాద్-4 చిరునామాకు దిగువ పేర్కొనబడిన తేదీలలో మధ్యాహ్నం 12.30 గంటలకు లేదా అంతకు పూర్వం చేరునట్లుగా కోరబడుచున్నవి. అదే తేదీ మధ్యాహ్నం 12.30 లకు యూనివర్శిటీ ఇంజనీరుగారిచే, వారి కార్యాలయమునందు అప్పటికి హాజరైన కంట్రాక్టర్ సమక్షము టెండర్లు తెరవబడును.

వ. నెం.	పనియొక్క పేరు	కంట్రాక్టు విలువ (సుమారు) రు.	టెండరు ఖరీదు రు. పై.	ఎర్నెస్టుమనీ డిపాజిట్ మొత్తము రు.	పనిపూర్తి చేయు కాలము	కంట్రాక్టు స్వభావం	కంట్రాక్టు యొక్క తరగతి	రిమార్కులు
1	2	3	4	5	6	7	8	9
	తిరుపతి-అగ్రికల్చరల్ యూనివర్శిటీ కాంపస్‌లో పనులు							
1.	తిరుపతిలో వి పెట్టినరీ పైన్సు కాలేజీ హాస్టలు నిర్మాణము	10,50,000	77.25	26,250/-	2 సంవత్సరాలు	L.S	కాలు II మరియుఅపైన	
2.	సీనియర్ సాఫ్ క్వార్టర్లు నిర్మాణము	2,81,000	30.90	7,025/-	1 సంవత్సరం	L.S	కాలు III మరియు అపైన	
3.	గ్రీన్ హౌస్ - కం - పాట్ కల్చరీ హౌస్ నిర్మాణము	1,65,000	30.90	4,125/-	1 సంవత్సరం

విశాఖ డెడాక్‌లో భారీ నౌకలకు మరమ్మతులు

57 వేల టన్నుల ఓడలకు కూడా అవకాశం వున్నట్టు తాత్కాలిక మేనేజింగ్ డైరెక్టర్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విశాఖపట్నం, మే 1—

హిందుస్థాన్ డ్రైడాక్‌లోకి 42 వేల డెడ్‌వెయిట్ టన్నుల నౌక ప్రవేశించడంతో భారతీయ డ్రైడాకింగ్ చరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభమైంది. ఈ నౌక పొడవు 635 అడుగులు.

ఇంత పెద్ద నౌకను ఇంతవరకు ఇండియాలో డ్రైడాక్ చేయలేదు. ఇన్ని సంవత్సరాల నుంచి ఓడలను భూమి మీదనే వుంచి బాగుచేయడం వంటి పనులు విదేశాలలో జరుగుతున్నాయి. బొంబాయిలో మేజగాన్, కలకత్తాలో గార్డెన్ రీచ్ డ్రైడాక్స్‌లో పన్నెండు నౌకలకు ఇంతవరకు బాగుచేత పనులు, పెయింటింగ్ పనులు జరుగుతున్నాయి.

హిందుస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రం అయిదుకోట్ల వ్యయంతో నిర్మించిన ఈ డ్రైడాక్ నవంబరు ఎడవ తేదీనుంచి ప్రారంభమైంది. ఈ డాక్‌యార్డులో 57 వేల డెడ్‌వెయిట్‌గల 800 అడుగుల పొడవైన నౌకలకు స్థానం వుంటుంది.

అయితే గ్రేట్ ఈస్టర్న్ కంపెనీకి చెందిన "జగజీవన్" వాణిజ్యనౌక ప్రతి సంవత్సరం పెయింటింగ్, బాగుచేతలు, డ్రైడాకింగ్‌వంటి పనులు ఈ డ్రైడాక్‌లో మొదటిసారిగా జరుగుతాయి.

ఈ సందర్భంలో నిపుణుల బృందాన్ని డాక్‌లోకి తీసుకొనివెళ్ళి నౌకా కేంద్రం తాత్కాలిక మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ డి. ఎన్. సేథి అన్ని విభాగాలను చూపించారు.

ఔటర్ హార్బర్ నిర్మాణం జరుగుతున్నందువల్ల 635 అడుగులకు మించిన పొడవైన ఓడలను లోపలికి రానీయడంలేదు. ఔటర్ హార్బర్ నిర్మాణం ముగియగానే 750 అడుగుల నౌకలకు కూడా స్థానం లభిస్తుంది.

తమ నౌక మొదటిసారిగా ఇండియా డ్రైడాక్‌కి ప్రవేశిస్తున్నదని "జగజీవన్" కెప్టెన్ వివియన్ తెలియజేశారు.

ఇంతకుముందు వరకు జగజీవన్‌లో ఈ నౌకను డ్రై-క్ చేసేవారు. జపాన్‌లో అత్యంత అధునికమయిన పరికరాలు, నిపుణులు వున్నందువల్ల సాధారణంగా డ్రైడాకింగ్ కుగాని, నీటిలో వెళ్ళుచేత పనులు చేయడానికిగాని అదు రోజులు పడుతుంది.

అయితే తాము ఎనిమిది రోజులలో మొత్తం పనులు పూర్తి చేయగలమని, వార్షిలు కూడా దాని స్వల్పంగా వుంటాయని డ్రైడాక్ మేనేజర్ తెలియజేశారు.

1971-72లో డ్రైడాక్ పనిచేయడం ప్రారంభించిన అడుగులలోగానే బాగుచేతల క్రింద 45 లక్షలు, డ్రై-కింగ్‌వల్ల 80 లక్షలు లభించాయి. డ్రైడాక్‌కు ఓవర్‌టైమ్ లాభాలను లెక్కకడుతున్నట్టు వస్తు చీఫ్‌అకౌంట్స్ ఆఫీసర్ శ్రీ కె. ఆర్. గుప్తా తెలియజేశారు.

ఔటర్ హార్బర్ వద్ద మరొక డ్రైడాక్

లక్షమంది రెండు లక్షల టన్నుల నౌకల కోసం ఔటర్ హార్బర్ వద్ద మరొక డ్రైడాక్‌ను నిర్మించనున్నట్టు కూడా శ్రీ డి. ఎన్ సేథి ప్రకటించారు.

నివేశన స్థలాలపై లెవీ విధించే ప్రతిపాదన

విశాఖపట్నంలో శ్రీ లక్ష్మణదాసు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విశాఖపట్నం మే 1—

నివేశన స్థలాలపై లెవీ విధించే ప్రతిపాదన వరికీ లభించని రాష్ట్ర హౌసింగ్ శాఖ మంత్రి శ్రీ ఉకలాపు లక్ష్మణదాసు ఇక్కడ తెలియజేశారు.

పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శ్రీ లక్ష్మణదాసు విశాఖపట్నంవంటి ప్రదేశాలలో భూమి విలువ విపరీతంగా పెరుగుతున్నదని, భూమి స్వంతదారు కృషి ఎమి లేకుండానే భూమివిలువ పదిరెట్లవరకు పెరిగిపోయిందని శ్రీ లక్ష్మణదాసు చెప్పారు.

గృహనిర్మాణం, మురికివాడల నిర్మూలన వంటి కార్యక్రమాలకు ప్రభుత్వానికి ఎంతో ధనం అవసరమౌతున్నదని, అందులో కొంత భాగం నివేశన స్థలాలపై వస్తు రూపంలో రాబట్టుకుంటే ప్రజలకు గృహసౌకర్యం కలగజేసే ఏ కార్యక్రమంలో ఎంతో సహాయకారిగా వుంటుందని శ్రీ లక్ష్మణదాసు చెప్పారు

మురికివాడల నిర్మూలనకు ప్రభుత్వం, అధిక ప్రాధాన్యత ఇస్తుందని, త్వరలోనే మురికివాడల నిర్మూలనకు ఒక బోర్డును ఏర్పాటు చేస్తారని ఆయన చెప్పారు.

బోర్డు ఏర్పాటుకుముందే హైదరాబాద్ విశాఖపట్నం, విజయవాడ, వరంగల్ పట్టణాలలో మురికివాడల నిర్మూలన కార్యక్రమం చేపడతారని శ్రీ లక్ష్మణదాసు తెలియజేశారు.

మే అయిదవ తేదీనుంచి మూడు రోజులపాటు ఊటీలో గృహనిర్మాణంపై జరిగే సెమినారులో కాసు బ్రహ్మానందరెడ్డి, తత్వాత రిక్షా వెళ్ళి మురికివాడల నిర్మూలనకు మరింత ఎక్కువ మొత్తంలో నిధులు సేకరణకు ప్రయత్నిస్తానని శ్రీ లక్ష్మణదాసు చెప్పారు.

అమ్మకం పన్నుశాఖ దాడులు

విశాఖపట్నం, మే 1— విశాఖపట్టణం డివిజన్ అమ్మకం పన్ను శాఖ అధికారులు ఇటీవల ఇక్కడ దుకాణాలు, హోటళ్ళపై దాడులు జరిపారు.

విశాఖపట్టణం పి. టి. ఓ. శ్రీ డి భూషణరావు సహకారంతో శ్రీ పి. నీలకంఠరావు దాడులు నిర్వహించారు.

విశాఖపట్టణంలో రెండున్నర లక్షల రూపాయల మేరకు అమ్మకం పన్ను ఎగవేత జరిగినట్టు వెల్లడైంది.

పన్నుల ఎగవేతవల్ల ప్రభుత్వానికి 32 వేల రూపాయల నష్టం చ్చింది. పన్నులు ఎగవేసినవారిపై కేసులు నమోదు చేస్తున్నారు.

తూర్పుగోదావరిజిల్లాలో రూ 461.11 లక్షల స్వల్పకాలిక ఋణాలు

1971-72 లో ఇచ్చినట్టు సహకార శాఖాధికారి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ మే 1 — సహకార శాఖ అధికారులు నిర్వహించిన కార్డేలందిన అయిదురోజుల పాటు జరిగిన సెమినార్ కానులకు ఇటీవల జిల్లా కలెక్టరు శ్రీ మాలకొండయ్య ప్రారంభోత్సవంచేస్తూ, ఒకరి అభిప్రాయాలు నొకరు అర్థంచేసుకోవడానికి ఇటువంటి సమావేశాలు నిర్వహించడం అవసరమని అన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన సహకార ఉద్యమం పురోగమనానికికొందరు స్వార్థపరులు అడ్డుతగులుతున్నారని విమర్శించారు. బలహీన వర్గాలకు సేవ చేయడమే ధ్యేయంగా పెట్టుకోవాలని ఆయన సహకార ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. పేద ప్రజలకు గృహాలు నిర్మించడంలో సహకారశాఖ, జిల్లా సరిపత్ ఇంజనీరింగ్ శాఖ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.

తొలుత జిల్లా సహకార శాఖాధికారి శ్రీ సుధాకరరావు అధ్యక్షోపన్యాసం చేస్తూ, తమ శాఖను పునర్వ్యవస్థీకరించిన తర్వాత మంచి అభివృద్ధిని సాధించినట్టు తెలియజేశారు. 1971-72 వ సంవత్సరంలో జిల్లాలో సహకార కేంద్ర బ్యాంకులు స్వల్పకాలిక ఋణాల క్రింద రూ. 461.11 లక్షలు, మధ్యకాలిక ఋణాల క్రింద 665 వేలు ఇచ్చినట్టు ఆయన తెలియజేశారు.

ఒక ప్రాంతంలో జరిగిన దర్యాప్తునుబట్టి సహకార శాఖలు కేవలం 20 శాతం మాత్రమే ఆర్థిక సహాయం అందింపజేస్తున్నాయని, 50 శాతం వడ్డీ వ్యాపారస్థులు మంచి ఋణాలు తీసుకుంటున్నారని శ్రీ రావు వివరించారు.

దీన్నిబట్టి సహకారశాఖ పురోభివృద్ధి చెందినప్పటికీ సమాజం మొత్తానికి ప్రయోజనకారిగా లేదని తెలుస్తున్నదని ఆయన అన్నారు.

మధ్య తరగతి ఆదాయం, తక్కువ తరగతి ఆదాయంగల వ్యక్తులు 115 మంది నుంచి రూ 16, 54, 700 ల ఋణాలకోసం దరఖాస్తులు చేశారని కూడా ఆయన తెలియజేశారు.



విజయవాడలో రజక మహాసభలో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఇస్మాయిల్ ప్రసంగిస్తున్న దృశ్యం

3 నెలల క్రితం చెప్పినా, బాగుచేయని కుళాయిలు

మంచినీటికోసం పౌరుల అవస్థలగురించి రాజమండ్రి కౌన్సిల్‌లో సభ్యుల విమర్శ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) రాజమండ్రి, మే 1—

చెడిపోయిన కొన్ని పబ్లిక్ కుళాయిలను బాగుచేయడానికి మూడు నెలల క్రితమే రు. 20 వేలను మంజూరు చేసినా నేటి వరకు ఒక్క కుళాయిని కూడా బాగుచేయలేదని, పౌరులు మంచినీటి కోసం పెక్కు అవస్థలు పడుతున్నారని రాజమండ్రి మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ పోతులు వీరభద్రరావు అధ్యక్షతన జరిగిన రాజమండ్రి పురపాలక సంఘం సాధారణ సమావేశంలో శ్రీయుతులు ద్వారపరెడ్డి రాజు, లంగు లక్ష్మణరావు, బేరి ముత్యాలరెడ్డి, వప్పల మునలయ్య ఆదారి పాండుమూర్తి మొదలయిన కౌన్సిలర్లు పేవనివి దృష్టికి పెట్టుకొని ఆ విధంగా విమర్శించారు.

గోరక్షణ పేటలో వంద అడుగుల పైప్ లైన్‌నువేసి అక్కడ వన్నులు కట్టుకుంటున్న కొన్నివందలకుటుంబాలకు మంచినీరుసరఫరా అవుతుందని కౌన్సిలర్లు, అక్కడి ప్రజలు ఇంజనీరింగ్ శాఖతో అడ నీలనుంచి ఎంత మొర పెట్టుకుంటున్నా వారు విన ం లేదని, అక్కడి ప్రజలు దాంబాద వడుతున్నారని వారు చైర్మన్ దృష్టికి తెచ్చారు.

మే నెలనాటికి మంచినీటి ఇబ్బంది దాంభాగం తొలగుతుందని చైర్మన్ మూడు నెలల క్రితమే చెప్పినా ఇంతవరకు ఆ మూడనలేని కానరావడంలేదని. పైగా మంచినీటి ఇబ్బంది ఇంకా పెరుగుతున్నదని కౌన్సిలర్లు పేర్కొన్నారు.

త్వరలోనే మంచినీటి ఇబ్బంది తీరగలదని అశిస్తున్నామని చెయ్యగా శ్రీ వీరభద్రరావు హామీ ఇచ్చారు.

శ్రీయుతులు వప్పల మునలయ్య, బూర నీలకామయ్య, ఆదారి పాండుమూర్తి పారిపర్యవసానాలు పాడిదొడ్లు బాగుచేసి స్థలాలను కొన్నవి మ, రోడ్లు ప్రక్కన పారవేస్తున్నారని, అసలు మురికి కాల్వలు శుభ్రం చేయకుండా వుండడం వల్లనే దుర్గంధంతో బాధపడుతున్న ప్రజలకు ఇదిమరీ బాధాకరంగా వున్నదని తెలియజేశారు.

పెద్దరిగ్రేడ్ కాలరీ ఇన్ స్పెక్టరు శ్రీ సుబ్రహ్మణ్య పాండుమూర్తి మాటాడుతూ కడచిన మూడు నెలల నుంచి నైట్ సాయిల్ డ్రమ్ములు లేకపోవడంగా కాల్వలలో మ, పాయిఖానాల వక్కన గోడుగుతీసి ఈ మైలంతా వదేస్తున్నారని అన్నారు.

శ్రీ గొల్ల వదాశివరావు ఇంజనీరింగ్ సెక్షన్‌లోని సూపర్వైజర్లపై ఏ వార్డు కౌన్సిలర్లయినా పిర్యాదుచేస్తే సూపర్వైజర్లు శత్రుత్వం పెట్టుకొని అవస్థలకు అసలు నీరు అందకుండా ప్రజలను బాధిస్తున్నారని, ఈ విషయాన్ని కాసు బ్రహ్మానందరెడ్డి గారికి తెలియజేయగలమని అరోపించారు.

శాశ్వతిక సరిపారికి, వాటర్ లారీల అద్దెలకు రు. 92 వేల ఎనిమిది వందల రూపాయలను మంజూరు చేయడంతో సహా దర్పల పిదవ 84 అంశాలుగల అజెండాను కౌన్సిల్ పరిష్కరించింది.

భువనగిరి సమితిలో 5.22 లక్షల ఖర్చుతో హరిజనవాడలు

భువనగిరి, మే 1— పంచాయతీ సమితి సమావేశం ఇటీవల సమితి ప్రెసిడెంటు శ్రీ కె. నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి కొనన సభ్యులు శ్రీ పున్నారెడ్డి, ఇతర అధికారులు హాజరయ్యారు.

శ్రీ నరసింహారెడ్డి ప్రసంగిస్తూ, సమితి ప్రాంతంలో నీటి కొరత, పశువుల మేత కొరతను జిల్లా కలెక్టరు గమనించారని, 20 మంచినీటి బావులను మంజూరు చేశారని, మరికొన్ని మంజూరు కాగలవని తెలియజేశారు.

విస్తృత పరకంకింద అన్ని గ్రామ పంచాయితీలలో గల బావులను తవ్వించి భవిష్యత్తులో ఉత్పత్తులు జరిగేటట్టు చేసినట్టు కూడా ఆయన వివరించారు.

బి.డి.ఓ. శ్రీ పి. రామస్వామి, 1972-73 సంవత్సరానికి భౌతిక లక్ష్యాలను సమర్పిస్తూ వ్యవసాయ రంగం అభివృద్ధి పథకం ద్వారా ఎడు కమ్యూనిటీ బావులను, ఎను విద్యుత్ మోటార్లను తాకుడుపోమారం, బెల్లెపల్లి, గూడూరు మేడిపల్లి, పిల్లైపల్లి, జుబూరు, అంజూరు, సంగం, అన్నంపల్లి గ్రామాలకు మంజూరు చేసినట్టు తెలిపారు. సమితి ప్రతిపాదించిన మరో 30 బావులను గురించి పరిశీలించడానికి ప్రాజెక్టు అధికారి ప్రసాద్ వర్యటించారని అయన తెలియజేశారు.

జిల్లా వెటర్నరీ అధికారి డాక్టర్ టి. వి. సుబ్బారావు ప్రసంగిస్తూ, పశువుల వ్యాధుల నిరోధానికి ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ కోటిరెడ్డి ప్రసంగిస్తూ, పర్చేజ్‌లు వాటికి నూరు శాతం నన్నులు వసూలుచేయడానికి కృషి చేయాలని సూచించారు.

సమితిలో వివిధ సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను సమీక్షిస్తూ, జిల్లా కలెక్టరు తొమ్మిది హరిజనవాడలను మంజూరు చేశారని, వాటిలో రెండు భువనగిరి మునిసిపాలిటీలో నిర్మించనున్నట్లు వి. డి. ఓ తెలియజేశారు.

ఒక్కొక్క ఇంటికి రు. 1800 ల చొప్పున 290 గృహాలకుగాను రు. 5.22 లక్షల రూపాయలు ఖర్చవుతుందని ఆయన తెలియజేశారు.

ప్రొద్దుటూరు స్టేట్ బ్యాంకిచే ఏడు లక్షల వ్యవసాయ ఋణాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ప్రొద్దుటూరు, మే 1— రైతులు సంవత్సరం పట్టు కొనుగోలు చేయడానికి, భూముల పేద్యాభివృద్ధికి, పంటల ఋణాలు, ఇతర అవసరాల నిమిత్తం ప్రొద్దుటూరు స్టేట్ బ్యాంకు ఇప్పటివరకు రు. 7,14 000 లు రైతులకు అప్పుగా యిచ్చింది. ప్రత్యేకం కొనుగోలుకు రూ. 20 000 లు, మెత్త వ్యవసాయానికి రు. 5 000 లు, ఎడువుల ఖరీదుకు రు. 25,000 లు చొప్పున యిచ్చింది.

ఈ బ్యాంకు 38 లక్షల పరిశ్రమలకు రూ. 9.78 లక్షలు ఋణాలుగా యిచ్చిందని ఏజెంటు తెలియజేశారు. వీటిలో రు. 2.12 లక్షలు లారీలు మొదలైన రవాణా దారులకు కొనుగోలుకు మంజూరు చేసింది.

ప్రొద్దుటూరు వృత్తులవారికి సాధి ంది.

పూర్తి వివరాలతో జిల్లా గెజెట్లు ప్రచురణ

విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎం. వి. రాజగోపాల్ వెల్లడి

విశాఖపట్నం, మే 1—రాష్ట్రంలో వివిధ రకాల పరిపంగాలం పైన్లను వేయడం జరిగింది. 94 వేల రూపాయల మొత్తాన్ని గెజెటను రూపొందించినట్లు, ఇది ఇతర రాష్ట్రాల ప్రజలకు కూడా ఆసక్తిదాయకంగా వుంటుందని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎం. వి. రాజగోపాల్ నిన్న ఇక్కడ విలేకరులవారితో మాట్లాడుతూ అన్నారు.

ఆయా ప్రాంతాలు పర్యటించి సమావారాన్ని సేకరించడానికి రిపోర్టు అసిస్టెంట్లు, ఇతర సిబ్బందితో వరంగల్, అనంతపూర్ విజయవాడలో మూడు యూనిట్లను నెలకొల్పినట్టు కూడా ఆయన తెలియజేశారు.

జూన్ నాటికి గెజెట్ పని పూర్తవుతుందని. కేంద్ర ప్రభుత్వం విద్యా శాఖ కూడ కేంద్ర గెజెట్లు రూపొందిస్తున్నట్టు శ్రీ రాజగోపాల్ తెలియజేశారు.

రాష్ట్రంలో గల 21 జిల్లాలకు సంబంధించిన జిల్లా గెజెట్లు పూర్తయినాయి, వాటికి విడిగా కేంద్ర ప్రభుత్వం అమోదించిందని ఆయన చెప్పారు వీటి కోసం కేంద్రం 40 వేల రూపాయల వరకు ఒక్కొక్క గెజెట్‌కు మంజూరు చేసింది. కేంద్ర అధ్యక్షుల్ వీటి తయారీ పథకం చేపట్టింది అయన అన్నారు.

ఒక్కొక్క గెజెట్ 500 పేజీలకంటుందని గుంటూరు, అనంతపూర్ జిల్లాల గెజెట్లు ఇంకా ఎక్కువ పేజీలుంటాయని అయన తెలియజేశారు.

ఈ గెజెట్‌ధర వచ్చే నుంచి 15 రూపాయలవరకు వుంటుంది. కావలసిన వారు కొనుక్కొనవచ్చునని కూడా ఆయన తెలియజేశారు. వీటిని ప్రైవేటు ప్రెసిలో ముద్రించడానికి ప్రభుత్వం అనుమతి వచ్చిందని ఆయన చెప్పారు.

ప్రతి జిల్లా గెజెట్లో 18 భాగాలు వుంటాయి జిలాలోని అన్ని వివరాలను అందులో పొందుపరుస్తున్నారు భౌగోళిక పరిస్థితులు, వాతావరణం, నదులు, ఖనిజాలు జిల్లా పరిధి మీరంగా వుంటుంది. జిలాలో వి బ్యాంకింగ్, విద్య, కాంతి దీపాలు రెవిన్యూ పరిపాలన, ఆర్థిక వ్యవహారాలు, పారిశ్రామిక జీవనం, జనాభా, పండుగలు, ఆహారపు అలవాట్లు తదితర విషయాలకు సంబంధించిన వివరాలు వుంటాయి.

విద్యార్థులలో అశాంతికి కారణం

శ్రీ రాజగోపాల్ వివరణ

తెనాలి, మే 1— కాసు బ్రహ్మానందరెడ్డి గవర్నమెంటు విద్యార్థులలో అశాంతికి ప్రధాన కారణమని స్టాటిక్ వి. ఎస్. ఆర్. కాలేజి, జె.ఎం జె. కాలేజి, తాలూకా జూనియర్ కాలేజీల ఉపాధ్యాయ సిబ్బంది సమావేశంలో రాష్ట్ర హయ్యరీ ఎడ్యుకేషనల్ డైరెక్టరు శ్రీ రాజగోపాల్ ప్రసంగిస్తూ అన్నారు.

లోపిన — అధ్యయనాల పద్ధతి తెగిపోయిందని ఉపాధ్యాయులకి, విద్యార్థికి సత్సంబంధాలు వుండడంలేదని అయన అన్నారు. ఉన్నతమైన లోధివా పద్ధతులు అమలు పరచవలసిందిగా అయన విజ్ఞప్తి చేశారు.

కరపిరాష్ట్రం అనేది జాతీయ సమస్య అని శ్రీ రాజగోపాల్ అన్నారు. మనకు ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక వనరులు పెక్కువైనప్పటికీ ఉన్నత విద్యాకోసం ఎక్కువ డబ్బు వెచ్చించాలన్న ఉత్సాహం వుందన్నారు. అందువల్లనే మన దేశంలో కూడా ఉన్నత విద్య పెరుగుతున్నదని అన్నారు.

కాలేజీలో యువకులైన అధ్యాపకులకు ఒక పథకాన్ని అమలు పరచమన్నట్టు అయన ప్రకటించారు. వారి అర్హతలను పెంపొందించడం ఈ పథకం లక్ష్యమని శ్రీ రాజగోపాల్ అన్నారు.

ఈ సమావేశానికి వి. ఎస్. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మీనాథరావు అధ్యక్షత వహిస్తూ, ప్రస్తుత విద్యావిధానంలో విజ్ఞానం అనేది అహ్మన్యతగానే వుంటున్నదని, అది చిత్తశుద్ధికాదనే అభిప్రాయం వుందన్నారు, ఈ విద్యావిధానంలో విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వవలసిందిగా కోరారు.

రోడ్ వర్క్సు పథకాల అమలులో అవనిగడ్డ సమితికి ద్వితీయ స్థానం

వివిధ రంగాలలో సాధించిన ప్రగతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, మే 1— కృష్ణా జిల్లాలో దివి సీమ పేరుపొందిన అవనిగడ్డ సమితిప్రాంతం ఈ దశాబ్దంలో ప్రగతి ప్రధాన పురోగమిస్తున్నది

ఈ సమితిలోని 44 గ్రామ పంచాయతీలలో 1971-72 వ సంవత్సరంలో వన్నులు నూటికి నూరుపాళ్లు వసూలు అయ్యాయి.

ఈ సంవత్సరం బృహత్తర కార్యక్రమం క్రింద రోడ్డు వర్క్సు కార్యక్రమాలను అమలుపర్చడంలో అవనిగడ్డ సమితి రాష్ట్రంలో ద్వితీయస్థానాన్ని ఆక్రమించింది. ఈ సమితి ప్రాంతంలో మూడులక్షల రూపాయల ఖర్చుతో రోడ్ వర్క్సు కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది.

సమితి ప్రాంతంలో గ్రామీణ ఉపాధి కల్పన పథకం అమలుకు ప్రభుత్వం ఒక బృహత్తర పథకాన్ని పంజూరు చేసింది. ఈ పథకాన్ని మూడేళ్ల అమలు పర్చడానికి రాష్ట్రప్రభుత్వం 21 లక్షల రూపాయల మొత్తాన్ని మంజూరు చేసింది.

అవనిగడ్డ సమితి ప్రాంతంలో వి బంగాళాఖాతం బెల్ ప్రాంతంలో సహా 25 కొత్త గ్రామాలకు మంచినీటి పథకం కల్పించడానికి రు. 2 35,000ల ఖర్చుతో ఒక సమగ్రమంచినీటి పథకం పథకం అమలుపర్చడానికి ప్రభుత్వం సమితికి అనుమతి ఇచ్చింది.

వ్యవసాయం 1971-72 సంవత్సరంలో 8978 ఎకరాలలో అధికపంట పండే వివిధ రకాల పరిపంగాలం పైన్లను వేయడం జరిగింది. 94 వేల రూపాయల మొత్తాన్ని రైతులకు ఎరువు కరీదు చేయడానికి వి. ఎం. ఎస్ ఋణాలక్రింద పంపిణీచేశారు.

దుర్బల వర్గాలకు సహాయం

అవనిగడ్డ సమితి ప్రాంతంలోని హరిజనుల అవసరాలను గమనించడానికి సమితి గ్రామాలలో సర్వేను జరిపించారు. సమితి గ్రామాలలో మూడు సంవత్సరాలపాటు అమలుజరపడానికి ఒక బృహత్తర పథకాన్ని తయారుచేశారు. ఈ పథకాన్ని ప్రభుత్వ పరిశీలనకు పంపారు

హరిజనులకు తుదకు భూమి కొనుగోలుకు సహాయపడడానికి క్రింద ఇళ్ళకాలనీలను నిర్మించే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది

పశువులవారిపాలెం పెద్దపోలు, అవనిగడ్డ గ్రామాలలో కాలనీల నిర్మాణం పూర్తి అయినవి, మిగతా మూడు గ్రామాలలో ఇళ్ళ కాలనీల నిర్మాణం కొనసాగుతున్నది.

ఎడుదు మొండి, జొన్నపేట, వెంకటాపురం గ్రామాలకు మంజూరైన సహకార ఇళ్ళ కాలనీల నిర్మాణం కొనసాగుతున్నది.

దళితులలో వంద ఇళ్ళు నిర్మించి ప్రతిపాదన ఒకటి వున్నది.

పెద్దపోలు గ్రామంలోని 11 మంది హరిజనులకు పాడి ఎరువులను పరిపూర చేశారు

సమితి ప్రాంతంలో పన్నీడీకొ నిర్మించే మూడు హాస్టళ్ళు వున్నాయి. వాటిలో ఒకటి అవనిగడ్డలో రెండు పల్లపట్టెలోను ఏర్పాటు అయినవి.

ఎండాయతీ సమితి అధ్యాక్షుడు 14 ఎలిమెంటరీ స్కూళ్ళు కొనసాగుతున్నాయి 6, ఎలిమెంటరీ స్కూళ్ళలో వి 2650 మంది పిల్లలకు కేరీ వండ్వారి మధ్యాహ్న భోజన పదార్థాలను సరఫరాచేయడం జరుగుతున్నది

ఈ సమితిలో మత్స్య పరిశ్రమ అభివృద్ధికి పెద్దఎత్తున ఎర్పాట్లు జరిగాయి. ఇక్కడి గ్రామాలలో నివసిస్తున్న మత్స్యకారులకు ఇతోధిక సహాయం అందచేయడం జరుగుతున్నది. ఇంకా పౌష్టిక ఆహార పథకం (అప్లయిడ్ న్యూట్రిషన్) అమలుకు తగిన చర్యలు తీసుకోవడం సమితి గ్రామాలలో పశుసంపద అభివృద్ధికి పథకాలను, కార్యక్రమాలను అమలు పరుస్తున్నారు మహిళా సంక్షేమం

సమితి గ్రామాలలో 25 మహిళామండలాలను ఎర్పాటుచేసి వాటిని రిజిస్టరు సంస్థలుగా రూపొందించారు. 10 మహిళామండలాల అప్డేట్ న్యూట్రిషన్ కార్యక్రమం అమలు జరుగుతున్నది 10 మహిళా మండలాల అధ్యాక్షుల బాల్వాడీ స్కూళ్లకు కొనసాగుతున్నాయి కాంపోస్టు అభివృద్ధి నేమ్ మొదలైన పనులు చేయడానికి ఎర్పాట్లు జరిగింది.

అక్కడక్కడ వారిపాలెం పెద్దపోలు, అవనిగడ్డ గ్రామాలలో కాలనీల నిర్మాణం పూర్తి అయినవి, మిగతా మూడు గ్రామాలలో ఇళ్ళ కాలనీల నిర్మాణం కొనసాగుతున్నది.

ఎడుదు మొండి, జొన్నపేట, వెంకటాపురం గ్రామాలకు మంజూరైన సహకార ఇళ్ళ కాలనీల నిర్మాణం కొనసాగుతున్నది.

దళితులలో వంద ఇళ్ళు నిర్మించి ప్రతిపాదన ఒకటి వున్నది.

పెద్దపోలు గ్రామంలోని 11 మంది హరిజనులకు పాడి ఎరువులను పరిపూర చేశారు

సమితి ప్రాంతంలో పన్నీడీకొ నిర్మించే మూడు హాస్టళ్ళు వున్నాయి. వాటిలో ఒకటి అవనిగడ్డలో రెండు పల్లపట్టెలోను ఎర్పాటు అయినవి.

ఎండాయతీ సమితి అధ్యాక్షుడు 14 ఎలిమెంటరీ స్కూళ్ళు కొనసాగుతున్నాయి 6, ఎలిమెంటరీ స్కూళ్ళలో వి 2650 మంది పిల్లలకు కేరీ వండ్వారి మధ్యాహ్న భోజన పదార్థాలను సరఫరాచేయడం జరుగుతున్నది

ఈ సమితిలో మత్స్య పరిశ్రమ అభివృద్ధికి పెద్దఎత్తున ఎర్పాట్లు జరిగాయి. ఇక్కడి గ్రామాలలో నివసిస్తున్న మత్స్యకారులకు ఇతోధిక సహాయం అందచేయడం జరుగుతున్నది. ఇంకా పౌష్టిక ఆహార పథకం (అప్లయిడ్ న్యూట్రిషన్) అమలుకు తగిన చర్యలు తీసుకోవడం సమితి గ్రామాలలో పశుసంపద అభివృద్ధికి పథకాలను, కార్యక్రమాలను అమలు పరుస్తున్నారు మహిళా సంక్షేమం

సమితి గ్రామాలలో 25 మహిళామండలాలను ఎర్పాటుచేసి వాటిని రిజిస్టరు సంస్థలుగా రూపొందించారు. 10 మహిళామండలాల అప్డేట్ న్యూట్రిషన్ కార్యక్రమం అమలు జరుగుతున్నది 10 మహిళా మండలాల అధ్యాక్షుల బాల్వాడీ స్కూళ్లకు కొనసాగుతున్నాయి కాంపోస్టు అభివృద్ధి నేమ్ మొదలైన పనులు చేయడానికి ఎర్పాట్లు జరిగింది.

హోమియోపతి వైద్య పరీక్షా ఫలితాలు

గుడివాడ, మే 1— ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వ డాక్టరు గురురాజా హోమియోపతి మెడికల్ కాలేజీలో కడచిన డిసెంబరులో జరిగిన వన్ మెంటరీ పరీక్షలో ఈ కింది నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ శ్రీ ముదుగారి కటుంబరావు తెలియజేశారు:

డి. హెచ్. ఎం. ఎస్.

మొదటి సంవత్సరం (సి. ఎస్. సి) ప్యాస యినవారు: బయాలజీ. 1 2 3.

ఇంటర్మీడియెట్ రెండవ సంవత్సరం: 4 5 6 7 8 9 10.

పాస్టులలో ఉత్తీర్ణులయినవారు: మెటీరియా మెడికా 11 12 13

ఫిజియాలజీ: 11 మాత్రమే.

ఫైనల్ డి హెచ్. ఎం. ఎస్. (పార్టు. I) 14 15 16 20 21 22 37

పార్టులలో ఉత్తీర్ణులయినవారు: పాథాలజీ 17 18 19 25 26 27 28 29 30 32 33 34 35

హైజీన్, పోషర్ ప్రివెంటివ్ మెడిసిన్: 18 23 26 28 29 31 36

థెరాపెటిక్ మెడిసిన్ 19 23 24 27 31 32.

ఫైనల్ డి. హెచ్. ఎం ఎస్. (పార్టు II) 41 మాత్రమే.

పార్టులలో ఉత్తీర్ణులయినవారు:

మెడిసిన్: 40 43 45 47 50 51 56 58.

సర్జరీ: 38 39 40 42 43 52 56 59.

అబ్స్టెట్రిక్స్, గైనకాలజీ—38 44 45 47 52 58 59.

మెటీరియామెడికా:—40 42 43 44 45 46 47 49 50 51 54 55.

పీలాసఫీ అండ్ ఆథిక్స్—39 40 42 44 45 46 48 49 50 51 53 58.

ఫైనల్ డి. హెచ్. ఎం. 57 మాత్రమే.

డి. హెచ్. ఎం. ఎస్, పరీక్షలు

గుడివాడ, మే 1— కడప గురురాజా గవర్నమెంటు హోమియో కాలేజి, డి. హెచ్. ఎం. ఎస్. పరీక్షలు ఈనెల 15 వ తేదీనుంచి జరుగుతాయని ప్రిన్సిపాల్ డాక్టరు ఎం. కటుంబరావు తెలియజేస్తున్నారు.

చౌడవరంలో వృద్ధుని హత్య

బందరు, మే 1— ఇక్కడికి 13 మైళ్ళ దూరంలో వున్న చౌడవరం గ్రామంలో గత నెల 28 వ తేదీ 60 సంవత్సరాల వయసు కలిగిన శ్రీ వి. సుబ్బయ్య అనే వ్యక్తి హత్య చేయబడినట్లు తెలుస్తున్నది.

పొలాలకు నీరు పెట్టుకునే విషయంలో అయిదుగురి మధ్య ఎర్పడిన కలహం ఈ సంఘటన జరిగింది.

పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు.

తంతి-తపాల శాఖ

దిగువ తెలియపర్చిన అయిదుముల పదులకు. పి. పి. డబ్ల్యు. డి యొక్క అప్రూవ్డ్ మరియు అర్హత గల కంట్రాక్టర్లు మరియు ఎట్ పిడబ్ల్యు, ఎంఇఎస్ మరియు రైల్వేలు అప్రోపియేట్ లిస్టులో వున్న కంట్రాక్టర్లు నుండి పీలవేసిన అయిదుం రేటు పెంచడ బాండేలు అర్హతగల తరువు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ డివిజన్, (పిఆటి) హ

కొత్త చిట్టీలు

నెలకి రూ 100 — 2500 — 25 నెలలు
నెలకి రూ 50 — 2500 — 50 నెలలు
నెలకి రూ 200 — 5000 — 25 నెలలు
నెలకి రూ 100 — 5000 — 50 నెలలు
నెలకి రూ 200 — 10000 — 50 నెలలు
నెలకి రూ 400 — 20000 — 50 నెలలు

డబ్బుకోసమేనా మీ చింత ?
మార్గదర్శి ఉన్నది మీ చెంత !

మార్గదర్శి
చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

అబిడ్ సెంటర్, హైదరాబాద్ - 1 ఫోన్ : 46225
బీసెంట్ రోడ్, విజయవాడ - 2 ఫోన్ : 72270
మెయిన్‌రోడ్, విశాఖపట్నం - 1 ఫోన్ : 2424
రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ - 3 ఫోన్ : 76006
మెయిన్‌రోడ్, గుంటూరు - 3 ఫోన్ : 20055

Kiron - mcf 2

ఇంధనం విషయమై సమగ్ర జాతీయ విధానం

కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీచే త్వరలో తాత్కాలిక నివేదిక సమర్పణ

న్యూఢిల్లీ, మే 1—

జాతీయ స్థాయిలో పదిహేను సంవత్సరాలపాటు అమలులో వుండగల సమగ్రమైన ఇంధనం విధానాన్ని రూపొందించడానికి నియమించిన కమిటి త్వరలో తన తాత్కాలిక నివేదికను సమర్పిస్తుంది

దీర్ఘకాలిక ప్రాతిపదికన జాతీయ ఇంధనం విధానం రూపొందించాల్సిన విషయాలను పురస్కరించుకొని ప్రణాళికా సంఘం సభ్యుడు చైర్మన్‌గా గల ఒక కమిటి నియమించబడింది.

గనుల మంత్రిత్వ శాఖ పార్లమెంటుకు సమర్పించిన వార్షిక నివేదిక ప్రకారం ఆ మంత్రిత్వశాఖ అధీనంలోగల సంస్థలు ఎలా చేసిన తీరు సంతృప్తికరంగా వుంది

1971-72 లో బొగ్గు ఉత్పత్తి తగ్గినా, వచ్చే సంవత్సరం అదివరకు వున్న గరిష్ట స్థాయి (ఏడుకోట్ల 57 లక్షల 40 వేలటన్నులు) రికార్డు దాటిపోగలదని భావిస్తున్నారు.

1971-72లో ఇనుపఖనిజం 3 కోట్ల 20 లక్షల టన్నులు ఉత్పత్తి అయింది 2 కోట్ల 15 లక్షల టన్నులు ఎగుమతి అయింది.

కడచిన రెండు సంవత్సరాలలో దిగుమతికి ప్రత్యామ్నాయంగా వున్న అల్యూమినియమ్ ఉత్పత్తి నమీజ్ సంవత్సరంలో లక్ష 80 వేల టన్నులు పెరిగింది.

ఇస్రాయిల్ చర్యలకు ఏమలాదేవి సమర్థన

హైదరాబాద్, మే 1— వరంగల్లు జిల్లాలో దాదాపు కాంగ్రెసు నాయకులందరు ఎన్నికల సందర్భంగా పార్టీ వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొన్నారని అసెంబ్లీ ఎన్నికలలో పోటీచేసి ఓడిపోయిన శ్రీమతి ఎస్. విమలాదేవి ఆరోపించారు.

పి.వి.సి. అధ్యక్షుడు శ్రీ ఇస్మాయిల్ గైకొన్న చర్య సంస్థలో అభివృద్ధి విరోధక, ప్యూడలిస్టు శక్తులను తొలగించడానికి తోడ్పడగలదని కూడా ఆమె కొనియాడారు.

బాధ్యతగల పార్టీ నాయకులు చేసిన విద్రోహచర్యలపై విశేషమైన దర్యాప్తు జరిపించి గట్టి చర్యలు గైకొనాలని సూచించారు.

సువాసన బియ్యం

కటక్, మే 1— సువాసనగల ఎక్కువ దిగుబడినిచ్చే కొత్త రకం బియ్యాన్ని కేంద్ర బియ్యం పరిశోధనా సంస్థ అభివృద్ధిచేసి పెద్దఎత్తున చేసినట్లు వ్యవసాయ పరిశోధన జాతీయ మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం. ఎస్. స్వామినాథన్ నిన్న ఇక్కడ చెప్పారు

యు.ఎస్.ఐ. విలేకరితో మాట్లాడుతూ. ఎక్కువ దిగుబడినిచ్చే రకాలు పరిశోధన దశ దాటిపోయిందని ఇప్పుడు విడుదలచేసిన కొత్త రకాలు విత్తనంలో అనేక వన్నరకాలుకూడా ఉన్నాయని ఆయన చెప్పారు.

వచ్చే ఖరీఫ్ సంవత్సరంలో ఎక్కువ బియ్యం ఉత్పత్తికి కొత్త జాతీయ "మినికిట్" కార్యక్రమం క్రింద ఒరిస్సాలో వ్యవసాయదారులకు 500 ప్యాకెట్ల కొత్త రకం విత్తనాలను పంచిపెట్టడం జరుగుతుందని అందుకు అవసరమైన ఎరువులు, మందులుకూడా పంచిపెట్టడం జరుగుతుందని ఆయన చెప్పారు. కొత్త రకాలను పరీక్షచేయడానికి వీటిని పంచిపెడుతున్నామని ఆయన చెప్పారు.

తిరువేంద్రం సమీపాన పిడుగుపడి స్త్రీ మృతి

తిరువేంద్రం, మే 1— ఇక్కడికి సమీపాన వున్న పుంతురా గ్రామం మొన్నరాత్రి పిడుగుపడిన సంఘటనలో ఒక మధ్యవయస్సురాలు మృతిచెందినది. 12 మంది గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం అనంతపురిలో చేర్చారు.

సింహళంలో గోల్ఫ్ పోటీలు

పాకిస్తాన్‌పై ఇండియా గెలుపు; ఛాంపియన్‌షిప్ కైవసం: మహిళల పోటీలో కూడా విజయం

కొలంబో, మే 1—

ఇక్కడకు 120 మైళ్ళ దూరంలో నువారా ఎలియాలో జరిగిన పురుషుల ఓపెన్ అమెచూర్ ఛాంపియన్‌షిప్‌ను పాకిస్తాన్‌కు చెందిన తైమూర్ హసన్‌ను ఓడించి ఇండియాకు చెందిన లక్ష్మణ్ సింగ్ గెల్చుకొన్నాడు

పురుషుల పోటీలో లక్ష్మణ్‌సింగ్ 31 హోల్స్ స్వాధీనం చేసుకొన్నాడు.

సింహళంకు చెందిన క్రిస్టియన్ గోర్డన్‌పై ఇండియాకు చెందిన శ్రీమతి పి. కారాల్ ఓడించి ఛాంపియన్‌షిప్ గెల్చుకొన్నారు.

డేవిస్‌కప్ తూర్పు మండలం పోటీలు

మలేసియాపై ఇండియా విజయం

కౌలాలంపూర్, మే 1— నిన్న ఇక్కడ జరిగిన తూర్పు మండలం డేవిస్ కప్ టి-మైనర్స్‌లో మలేసియాను ఇండియా ఓడించింది.

రెండు సింగిల్స్ ఇండియా స్వాధీనం చేసుకొనడంతో భారత జట్టు 5.0 స్కోరు తేడాతో మలేసియాపై విజయం సాధించింది.

6-0, 6-4, 6-0 స్కోరుతో జైదీప్ ముఖర్జి ప్లేయింగ్ సెట్‌లో జైసుద్దీను ఓడించాడు.

చైనా టేబిల్ టెన్నిస్ జట్టు మెక్సికో సిటీ పయనం

టోక్యో, మే 1— అమెరికాలో పర్యటించిన తరువాత చైనా టేబిల్ టెన్నిస్ జట్టు మెక్సికోసిటీ బయలుదేరింది.

37 మంది సభ్యులుగల ఈ బృందం నిన్న బయలుదేరింది.

నెహ్రూ ట్రోఫీ సెమీఫైనల్స్

కొచ్చిన్, మే 1— నిన్న ఇక్కడ జరిగిన నెహ్రూ ట్రోఫీ సెమీఫైనల్స్ లీడర్స్ క్లబ్ జట్టుకు వర్వీస్ జట్టుకు మధ్య జరిగిన పోటీ డ్రా అయింది.

మే 4 వ తేదీన
అంతా మనమంచికే
ప్రత్యేక అనుబంధం
వెలువడుతుంది
★
మే 5వ తేదీ రాత్రి
9.30 గంటలకు వివిధభారతిలో
ప్రత్యేక రేడియో
కార్యక్రమం వినండి

18వ అఖిల భారత చేనేత వారోత్సవాలు
చేనేత వస్త్ర ప్రదర్శనము
విజయవాడ, గాంధీనగరం, జింఖానా క్లబ్ ఆవరణలో
2-5-72 మంగళవారము కార్యక్రమం
రాత్రి గం. 7-00 లకు
"కుమారి యం. సుమ అండ్ కుమారి ఉమ,
విజయవాడ వారిచే భరతనాట్యం."

కొత్త సంవత్సరపు తగ్గింపు అమ్మకములు
ప్రసిద్ధిచెందిన 1972 మోడలు, 5 సం॥ గ్యారంటీ, వెదర్‌ప్రూఫ్, ఆల్ వరల్డు తోపిడా ట్రాన్సిస్టర్లు, కలర్ లైట్‌లో, మంచికాబినెట్‌లో తగింపబడినది ఇవుడు నెలకు రు. 5/-లు వాయిదాపై పొందండి. ధర రు. 165/-లకు తగ్గింపబడినది. కొనుగోలుదార్లు వారి పేరు పరిపూర్ణ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయాలి. వస్తువులు పార్సిలుద్వారా పంపబడును.



AIR LINKERS (A.J.V)
Post Box No. 719, New Delhi-1

పైగ్రేజ్ కోర్టు తీర్పులపై నాగేంద్ర సింగ్ విచారణ

న్యూఢిల్లీ, మే 1— బొంబాయి, కలకత్తా ప్రైజ్ కోర్టులు ఇచ్చిన తీర్పులపై వచ్చిన అప్పీల్లును విచారించడానికి ప్రభుత్వం డాక్టర్ నాగేంద్ర సింగ్‌ను నియమించింది.

అయిదవ ప్రణాళికలో విద్యుదుత్పత్తి హెచ్చింపు

కార్యక్రమాన్ని రూపొందించడానికి అధ్యయన బృందం నియామకం

న్యూఢిల్లీ, మే 1 —

అయిదవ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించ నిమిత్తం కేంద్ర ఇరిగేషన్ శాఖ 28 మంది సభ్యులతో ఒక బృందాన్ని నియమించింది.

నిన్న ఇక్కడ విడుదల చేసిన ఒక అధికారిక ప్రకటనలో ఈ అంశాలను వెల్లడించారు. ప్రభుత్వపక్షాన సభ్యులుగా వుంటారు.

ఈ బృందానికి ఇరిగేషన్ శాఖ కార్యదర్శి శ్రీ వి. పి. పరేర్ నాయకత్వం వహిస్తారు. ఈ బృందంలో కేంద్ర నీటి పారుదల విద్యుచ్ఛక్తి కమిషన్ అధికారులు, దీనికి సంబంధించిన మంత్రిత్వ శాఖలవారు,

ఎవరెస్టు అధిరోహణ బృందంలో విభేదాలు

ఇక్కడ, మే 1— జాతి విభేదాలు, పోటీలవల్ల ఎవరెస్టు శిఖరారోహణకు మరొక ప్రయత్నం దెబ్బతిన్నది.

కడచిన సంవత్సరం అంతర్జాతీయ బృందం చేసిన విఫలయత్నంలో వైమనస్యాలవంటి వైమనస్యాలు పొడమినందువల్లనే అదు దేశాల సర్వతారోహకులతో కూడిన బృందంలో ఒక సభ్యుడు హెలికాప్టర్‌లో ప్రధాన స్థావరానికి చేరారు.

అదు దేశాల బృందంలో ఆసియన్ ఒక్కడే వున్నాడు. ఆయన తిరిగి వచ్చారు

అలా తిరిగి రావడానికి విశ్వసనీయమైన కారణాలు ఏమీ చెప్పలేదుగాని బృందం అంతా ఒకే దేశానికి చెందినవారైతే మంచిదని అన్నారు.

విపణి వీధి

పి. జి. యు. దొరకి

విజయవాడ, మే 1—

బులియన్ మార్కెట్

వెండి 1 కి. గ్రా		525.00
వెండి 10 గ్రా.		5.30

కొబ్బరి కాయలు (1000)

విజయవాడలో	(కొత్తవి)	380.00
	(పాతవి)	440.00
పాలకొల్లులో	(కొత్తవి)	320.00
	(పాతవి)	400.00
అమలాపురంలో	(కొత్తవి)	340.00
	(పాతవి)	400.00

ధాన్యం

అక్కుల్లు	100 కి. గ్రా.	68.00
వెంబిడ్లు		—

బియ్యం

అక్కుల్లు	100 కి. గ్రా.	105.00
వెంబిడ్లు		125.00

అపరాలు

కందులు		108.00
మినుములు	(కొత్తవి)	190.00
పెసలు	(కొత్తవి)	132.00
శనగలు		107.00
వేరుశనగకాయ		—
వేరుశనగపప్పు		—
వేరుశనగనూనె		362.50

తండ్రిని కావాలని తపించాడు!
తాళికట్టిన స్త్రీకి దగ్గరకాలేకపోయాడు!
విధివశాత్తూ లభించిన వంశోద్ధారకుడ్ని
పాడువిధి మళ్లీ దూరంచేసింది!
ఆ త్యాగమూర్తికి మిగిలిందేమిటి?
చివరికి జరిగిందేమిటి?
చూడండి!
మీరెన్నడూ చూసివుండని కొత్త తరహా చిత్రం!

మాధవీ ఆర్ట్ ప్రొడక్షన్స్...
వంశోద్ధారకుడు
నిర్మాత: A.S.R. ఆంజనేయులు
దర్శకత్వం: P. సాంబశివరావు
లక్ష్మీ ఫిలింస్
LAKSHMI

నేడే చూడండి!
లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్
సంపూర్ణ రామాయణము
లక్ష్మీ పిలింస్ ఈస్ట్‌మన్ కలర్

మీపాప దివిలోత్తమ ప్రమోదం

ఆరునెలలు రాగానే మీపాపకి గుడ్డుగాచేసిన అన్నం.
పప్పు ఆకకూరలు
పెడితే తిప్పు అతడు
బుద్ధిబలము దేహబలము
పెనివాడగావెరగబిచ్చు

మీ కుమారునికి ఆరు నెలలు వచ్చిన తరువాత తల్లి పాలు చాలవని ఆధునిక విజ్ఞానం నిరూపించింది. తల్లి పాలతోపాటు అన్నం వంటి ముద్ద ఆహారం కూడా అవసరం. అతని మెదడుకీ, దేహానికీ బలమిచ్చి, వ్యాధులను నిరోధించగల శక్తి నిచ్చే బలవర్ధక పదార్థాలుగల ఆహారం అవసరం. ఈ బలవర్ధక పదార్థాలు అతనికి నేటిలో లభిస్తాయి? బియ్యంనుంచా! అవును. భారత దేశంలో మామూలుగా తినే అన్నం నుంచి ఈ పుష్టికరమైన పదార్థాలు లభిస్తాయి. అన్నం మీ ఇంట లభించేదే గనుక ఎంతో తేలిక. చాలా చవుక. పసిపాపకి కావల్సిన కొద్ది మెతుకులు, మీరు తినే మీ కంచం నుంచే పెట్టవచ్చు. పాపకి కావల్సిన శక్తి సామర్థ్యాలనిచ్చి ఆరోగ్యవంతునిగా, పుష్టిగా ఉంచగల మంచి శక్తి అన్నానికి వుంది.

అందుచేత మీ పాపకి ఆరు నెలలు రాగానే, తేలికగా అరగడానికి వీలుగా బాగా వుడికిన అన్నం మెత్తగా కలిపి తినిపించడం ప్రారంభించండి. వీలయితే కొంచెం పప్పు ఆకు కూరలు కూడా పెట్టండి. అధిక పుష్టి లభిస్తుంది.

ఇవి కొద్ది మొత్తాలలో తల్లిపాలతో తోడుగా పెడితే, మీ పాప ఆరోగ్యానికి అద్భుతంగా తోడ్పడ గలవు.

అన్నం, ఆకు కూరలు, పప్పు తింటే పిల్లలు ఆరోగ్యంగా, ఆనందంగా పెరుగుతారు.

ఇండియన్ టొబాకో కంపెనీ లిమిటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd; Vijayawada-10
Editor : Narla Venkateswara Rao